JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 325 14 మంగళవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## సన్‌షైన్ హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి



**జనసైన్యం సిటి**

నగరంలోని సన్‌షైన్ హాస్పిటల్స్ నిర్వహణలో తీవ్రమైన చట్టపరమైన ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సదరు ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున ఆయన అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ.. సన్‌షైన్ హాస్పిటల్స్‌లో నార్కోటిక్ డ్రగ్స్ �\& సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (NDPS) చట్టాలను బహిరంగా ఉల్లంఘిస్తున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అధికారిక నివేదికలో తేలిందని పేర్కొన్నారు. ఐతీబస్త్రం ఖఅస జశీంఎవీఱఎం ాూష్, 1940 ప్రకారం బాధ్యులపై వెంటనే ఖీ×= నమోదు చేసి క్రిమినల్ చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనల ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను, ఫార్మసీ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. అలాగే, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు అధికారిక ఫిర్యాదు పంపి, ఇందుకు కారణమైన సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. "అత్యవసర వైద్య సేవలు అందించే ఆసుపత్రిలో కనీస ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక) ప్రమాణాలు లేవని అధికారులు గుర్తించినా.. కేవలం ఒక లక్ష రూపాయల ఫైన్ వేసి వదిలివేయడం దారుణం. అధికారులకు అన్నీ తెలిసినా మౌనంగా ఉండటం వెనుక ఉన్న అంతర్యమేమిటి? ప్రశ్నించారు. ఇలాంటి లోపాలు కొనసాగడం ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు అని అన్నారు."ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న సన్‌షైన్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంబంధిత పథకాల (EHS) అనుబంధాన్ని (Empanelmen) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండాలంటే కఠినమైన చట్టపరమైన చర్యలే తీసుకోవాలని డిమాండ్ చేశారు

10 రోజుల్లో విచారణకు కలెక్టర్ ఆదేశం:

ఈ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.. కరీంనగర్ అదనపు కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే (ఐఏఎస్) తో సన్‌షైన్ హాస్పిటల్స్‌పై సమగ్ర విచారణ జరిపిస్తామని, 10 రోజుల్లోగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బండారి శేఖర్ వెల్లడించారు.ఈ కార్యక్రంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత నాయకులు రాజిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

## డెయిరీ చైర్మన్ సి. రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**జనసైన్యం సిటి**

మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ (U S A), కరీంనగర్ డెయిరీ చైర్మన్ సి. రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.పాలు ఉత్పత్తి చేసే రైతుల సాధికారత మరియు పాల విప్లవాన్ని ప్రారంభించడంలో ఆయన చేసిన విశేష సేవలకు గాను రాజేశ్వరరావుకు ఈ డాక్టరేట్ ప్రదానం చేయబడింది.కరీంనగర్, జూలై 13, 2026: తెలంగాణ రాష్ట్రంలో పాలు ఉత్పత్తి చేసే రైతుల సాధికారత మరియు పాల విప్లవాన్ని ప్రారంభించడంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అలియాస్ కరీంనగర్ డెయిరీ చైర్మన్ సి. రాజేశ్వరరావుకు ఖుూాలోని మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.జూలై 19న న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లో ఉన్న 'ఇండియా హ్యాబిటాట్ సెంటర్'లోని 'గుల్మోహర్'లో జరిగే కార్యక్రమంలో శ్రీ రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు.వ్యవసాయ పట్టభద్రులైన శ్రీ రాజేశ్వరరావు, పాడి పరిశ్రమ రంగంలోనూ మరియు రైతుల సాధికారత దిశగానూ అవిశ్రాంత కృషి చేశారు; వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అదనపు ఆదాయ వనరుగా చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.రాజేశ్వరరావు నాయకత్వంలో కరీంనగర్ డెయిరీ అద్భుతమైన వృద్ధిని సాధించి, పాలు మరియు పాల ఉత్పత్తుల సేకరణ అలాగే అమ్మకాల పరంగా తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. మార్కెట్ పరిధిని విస్తరించడానికి మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడేలా ఆయన అనేక కొత్త ఉత్పత్తుల తయారీకి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం, లక్ష మందికి పైగా



రైతులు కరీంనగర్ డెయిరీకి పాలను సరఫరా చేస్తున్నారు..ఈ ప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచేందుకు, రైతులు మరియు పాడి పశువుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రారంభించడంలో శ్రీ రావు కీలక పాత్ర పోషించారు. 1971లో 12,000 లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన ఈ డెయిరీ, నేడు నుస్తుల్లాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని భారీ డెయిరీ (మెగా డెయిరీ) కేంద్రంతో 3 లక్షల లీటర్లకు పైగా సామర్థ్యానికి విస్తరించింది.శ్రీ రాజేశ్వర రావు అందుకున్న ఇతర అవార్డులలో ఇవి ఉన్నాయి: 2020లో 'ఉత్తమ మధ్య తరహా సంస్థ'గా 'ఇండియా డెయిరీ అవార్డు', 2019లో డెయిరీ రంగంలో 'ఉత్తమ రిటైలర్'గా 'ది హన్స్ ఇండియా అవార్డు', 2018లో దేశంలోనే 'ఉత్తమ నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తుల'కు గాను 'ఇండియన్ అగ్రికల్చర్ అవార్డు', 2017లో 'ఉత్తమ పారిశ్రామికవేత్త'గా కరీంనగర్ లయన్స్ క్లబ్ అవార్డు, 2014లో 'ఉత్తమ సామాజిక సేవ'కు గాను ఒంగోలులోని ఆచార్య ఎన్.జి. రంగా కిసాన్ సంస్థ అవార్డు, 2016లో ICAR (భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి) వారి 'ఉత్తమ రైతు' అవార్డు మరియు 2010లో 'ఉత్తమ సేవల' విభాగంలో 'డాక్టర్ సి. కృష్ణారావు అవార్డు'.

# రేవంత్ బుర్రనే సక్కగా పని చేస్తలేదు

కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్లు, బ్యారేజీలు, మోటార్లు, పంప్ హౌస్లు అన్నీ నిక్షేపంగా ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి బుర్రనే.సక్కగా పని చేస్తలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్లో విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లిస్తే, రేవంత్ చేసిన దొంగతనాల గురించి తాము మాట్లాడబోమన్నారు.

కేసీఆర్ ఒక్క మాట చెబితే తామే వెళ్లి పంపులు ఆన్ చేస్తామని హెచ్చరించారు.

**తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు, దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అమరవీరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డా సంజయ్ , స్థానిక ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిష్టయ్య సతీమణి శ్రీమతి పద్మావతి , కుమారుడు శ్రీ రాహుల్ , కోడలు శ్రీమతి వర్ష , కుమార్తె డాక్టర్ ప్రియాంకలతో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



ఇటీవల జన్మించిన కిష్టయ్య మనవడు బేబీ వేదాంత్ రాఘవ కిష్టయ్య ను కేటీఆర్ ఆశీర్వదించారు. చిన్నారికి వస్త్రాలు, కానుకలు అందజేయడంతో పాటు, కిష్టయ్య పేరులోని 'ఖ' అక్షరంతో రూపొందించిన ప్రత్యేక



లాకెట్‌ను బహూకరించారు. దీంతో పాటు కేసీఆర్ కిట్ అందించారు.


అలాగే, కిష్టయ్య కుమార్తె డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా ఫీజుల చెక్కును కేటీఆర్ అందజేశారు.కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆత్మీయంగా గడిపిన కేటీఆర్, అమరవీరుడు కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తమ ఇంటికి వచ్చి పరామర్శించి, మనవడిని ఆశీర్వదించి, కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు కుమార్తె విద్యకు ఆర్థిక సాయం అందించిన కేటీఆర్‌కు కిష్టయ్య కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ చూపిన ఆప్యాయత, ఆదరణ కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేసింది.

# పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల లో చికిత్సకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి




**జనసైన్యం సిటి**

తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ మండల శాఖ సర్వసభ్య సమావేశం 13 జులై 2026 సోమవారం రోజున సంఘం అధ్యక్షులు పి రాజగోపాల్ రావు గారి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ పెన్షనర్లు ప్రతి చికిత్సకు వెల్ నెస్ సెంటర్లకు వెళ్లకుండా అన్ని రకాల చికిత్సలు కార్పొరేట్ ఆసుపత్రుల్లోనే పొందే లాగా ఉత్తర్వులు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం హెల్త్ చెకప్ విధిగా అనుమతించాలని, భార్యాభర్తలలో ఒకరి నుండే హెల్త్ ప్రీమియంను మినహాయించే విధంగా ను ఒక సర్వేసు పెన్షనర్ మరియు ఫ్యామిలీ పెన్షన్ పొందే పెన్షనర్లలో ప్రీమియం ఒకరి నుండే మినహాయింపు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు పెన్షనర్లలో కూడా ఒకరి నుండే తగ్గింపు చేసి హెల్త్ కార్డులతో ఈ నెల 15 నుండి చికిత్సలు అమలయ్యే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ చేశారు. పిఆర్సి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అదే సందర్భంలో పెండింగ్లో ఉన్న డిఏలు మంజూరు చేయాలని, ఎక్కువ హెల్త్ ప్రీమియం డిడక్ట్ అయిన వాళ్లకు అడ్జస్ట్మెంట్ కొరకు ఎస్టీవోలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వంతో పెన్షనర్ల సంఘాలు జరుపుతున్న చర్చలు సఫలం కావాలంటే ప్రాథమిక సభ్యులు సంఘం ఇచ్చే పిలుపుకు ప్రతిస్పందించాలని, పోరాటాలకు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి జైన సత్యం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉస్మాన్ పాషా ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శంకర్ రెడ్డి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.జ. లింగన్న సిద్దిపేట మరియు కరీంనగర్ జిల్లాల నుండి ప్రధాన బాధ్యులు అతిథులుగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, ఆర్థిక కార్యదర్శి చంద్రమౌళి, మండల శాఖ కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులతో పాటు వివిధ మండల బాధ్యులు కూడా పాల్గొన్నారు. 150 మందికి పైగా పాల్గొన్న ఈ సమావేశం విజయవంతంగా జరిగింది. హుస్నాబాద్ మండల శాఖ సబికులకు కృతజ్ఞతలు తెలియజేసింది. మండల బాధ్యులు వి సుదర్శన స్వామి వందన సమర్పణతో సర్వసభ్య సమావేశం ముగిసింది.



శ్రీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు



అజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

# శాతవాహన కు అవార్డ్స్ పంట










**జనసైన్యం సిటి**

జె సి ఐ జోన్ 12 తేజస్ మీడికాన్ 2026 హైదరాబాదులోని కత్రియ హోటల్ నందు అవార్డ్స్ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జెసిఐ కరీంనగర్ శాతవాహనకు వివిధ రకాల సామాజిక, కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను వివిధ కేటగిరిలో అవార్డ్స్ రావడం జరిగింది. అవార్డ్స్ రావడం పట్ల జేసీఐ కరీంనగర్ శాతవాహన ప్రెసిడెంట్ జీఖీవీ ఆవుల సుధాకర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డ్స్ రావాడానికి కృషి చేసిన తన ఎల్ఓ మెంబర్స్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జోన్ ప్రెసిడెంట్ గౌతమ్ కుమార్ జైన్ కి, ఓజజూ గుండం మహేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆర్గనైజషన్ లో చేరి వారి యొక్క కమ్యూనికేషన్ స్కిల్స్, బిజినెస్సు ఇంప్రూవ్, సామాజిక సేవ చేయాలి అనే వారికి ఈ ఆర్గనైజేషన్ చాలా బాగా ఉపయోగపడుతుందని వివరాలకు 9059104560 నెంబర్ ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జెసిఐ కరీంనగర్ శాతవాహన ప్రెసిడెంట్ ఆవుల సుధాకర్ తో పాటు సెక్రటరీ, ఐపిపి సయ్యం సాయిబాబు,జీఖీణ లక్ష్మణ్ కుమార్ గొల్ల జెసి గంగుల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌన శిలలు వివరించే భూగ్రహ ఘన చరిత్రను తెలుసు కోవాలి



**జనసైన్యం సిటి**

నిర్జీవ మౌన శిలలు భూమాత ఘన చరిత్రను సవివరంగా వివరిస్తాయని, శిలల అధ్యయనంతో నాటి రాతి యుగం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు మానవాళి ప్రయాణ విశేషాలు, సాంస్కృతిక వారసత్వం సంపద బయట పడతాయని ప్రముఖ రచయిత, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపల్ లయన్: డాక్టర్: కెప్టెన్: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ శిలల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ రాక్ డే సందర్భంగా కరీంనగర్ నడిబొడ్డున ఉన్న పురావస్తు ప్రదర్శనశాలలో శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాతి యుగంలో మనిషి రాళ్లు లేదా శిలలను ఆయుధంగా, పని ముట్లుగా చేసుకొని జీవించారని అన్నారు. ఆ తర్వాత లోహ యుగం వచ్చిందని గుర్తు చేశారు. శిలల శాస్త్రీయ అధ్యయనంతో గత మానవ చరిత్రకు సాక్ష్యాలు దొరుకుతాయని, కార్బన్ డేటింగ్ ఆధారంగా శిలల వయస్సు నిర్ధారించవచ్చని తెలిపారు. నేడు గ్రానైట్ వ్యాపారంతో గుట్టలు, కొండలు కరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రానైట్ పరిశ్రమలతో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పురావస్తు మ్యూజియం ఏడీ ఎన్. సాగర్ మాట్లాడుతూ ఆర్కియలాజీ మ్యూజియంలో లక్షల ఏళ్ల నాటి శిలలు భద్రపరిచామని, దీనిలో ఆది మానవుడు వినియోగించిన లోహ పని ముట్టు, మట్టి పాత్రలు, పింగాణీ వస్తువులు లాంటి అమూల్యమైన పురావస్తు సంపద ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మర్రిపెల్లి మహేందర్, కార్యదర్శి నార్ల వేణుగాపాల్, కోశాధికారి లయన్ మెరుగు ప్రవీణ్ కుమార్, సీనియర్ లయన్ కె రాజెందర్ రెడ్డి, లయన్ పచ్చునూరి సురెందర్, మ్యూజియం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎన్ సాగర్‌ను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## మానవజాతికి అత్యంత సమీప బంధువులు

**ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి**

**(14 జూలై "ప్రపంచ చింపాంజీల దినం" సందర్భంగా)**



మానవజాతితో 98 శాతం వరకు అత్యంత సమీప పోలికలతో జన్యువులను కలిగి ఉంటాయి చింపాంజీలు. కేంద్ర ఆఫ్రికా చేశాల్లో అధికంగా కనిపించే చింపాంజీలు వన్య ప్రాణులుగా అడవుల్లో నివసిస్తూ ఉంటాయి. చింపాంజీలను అధ్యయనం చేయడానికి, పరిశోధనలు చేయడానికి తన జీవితాన్ని ఆసాంతం అర్పించిన డా జానె గుడ్‌ఆల్ అనే వనిత చింపాంజీల ఉనికి, జీవనశైలి పట్ల చేసిన కృషి అనన్య సామాన్యం. 65 ఏండ్ల క్రితం 14 జూలై 1960 రోజున టాంజానియాలోని గోంబె నేషనల్ పార్కులోకి ప్రవేశించి తన పరిశోధనలను ప్రారంభించింది. అడవుల్లో చింపాంజీల ప్రవర్తన, సమూహాల మధ్య సమన్వయ సహకారం, ఆ అరుదైన జంతువుల జీవన సరళి, వాటిని కాపాడవలసిన అవసరం పట్ల అవగాహన కల్పించడానికి జానె చేసిన సాధన వెలకట్టలేనిది. డా: జానె గుడ్‌ఆల్ చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 14 జూలై రోజున "ప్రపంచ చింపాంజీల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది.

**అంతరించే జాతుల జాబితాలో చింపాంజీలు:**

ప్రపంచవ్యాప్తంగా చింపాంజీల సంఖ్య పరిమితంగా ఉండడమే కాకుండా క్రమంగా తగ్గడం గమనించబడింది. అందువల్లనే చింపాంజీలను అంతరించే జాతుల జాబితాలోకి చేర్చడం జరిగింది. నేడు ప్రపంచ దేశాల్లో 1.7 నుంచి 3.0 లక్షల వరకు చింపాంజీలు ఉండవచ్చని అంచనా. వీటి సంఖ్య సాలీనా 3,000 వరకు తగ్గడం జరుగుతున్నాయి. ఇలా క్రమంగా తగ్గడానికి కారణాలుగా అక్రమ రవాణా, వేట, అడవుల నరికివేత, అక్రమ వ్యాపారం, ఆవాసాల కొరత, కార్చిచ్చులు, అక్రమంగా సాధు జంతువులుగా పెంచుకోవడం, పలు రకాల వ్యాధులకు గురికావడం లాంటివి పేర్కొనబడినవి. సగటున 50 ఏండ్ల వరకు బతక గలిగే చింపాంజీలు అడవుల్లో దాదాపు 12 నుండి 150 వరకు గుంపులు, గుంపులుగా సహజీవనం చేస్తుంటాయి. చింపాంజీలు అడవుల్లో పండ్లు, ఆకులు, చెట్ల ఇతర భాగాలను తనడమే కాకుండా క్రిమికీటకాలు, పక్షులు, గుడ్లు, ఇతర చిన్న చిన్న జంతువులను కూడా తింటూ సర్వభక్షకులుగా వర్గీకరించబడ్డాయి. మానవుల డిఎన్ఏ జన్యువులతో 98 శాతం పోలి ఉన్న మన అత్యంత సమీప బంధువులు చింపాంజీలు మాత్రమే అని గమనించి వాటిని కాపాడుకోవడానికి అడవులను కాపాడడం, అతిక్రమించి వేట లేదా రవాణాను కట్టడి చేయడం, వాటికి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం, వాటి ఆవాసాలను కాపాడడం, కార్చిచ్చులు రాకుండా చూడడం లాంటి చర్యలు తీసుకొని అంతరించకుండా రాబోయే తరాలకు అనేక లక్షల చింపాంజీల జాతిని బహుకరిస్తూ, అతి ముఖ్యమైన జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం.

## రేణికుంటలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**జనసైన్యం సిటి**



తిమ్మాపూర్ మండలం, రేణికుంట: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (National Deworming Day - NDD) సందర్భంగా రేణికుంట గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పాల్గొని పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో 01 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆరోగ్య శాఖ మార్గదర్శకాల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, కనపర్తి చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్లు ల్యాగల స్వరూప,నల్లాల రజిత,జిఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు, ఎలుక విజయలక్ష్మి, శ్వేత, కర్ర అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా చిరుత మంగ



**జనసైన్యం సిటి**

గంగాధర ప్రజా కార్యాలయంలో నియామకపు పత్రాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు గంగాధర మండల కేంద్రానికి చెందిన చిరుత మంగను మహిళా కాంగ్రెస్ పార్టీ కమిటీ గంగాధర మండల అధ్యక్షురాలిగా నియమిస్తూ మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం గంగాధర ప్రజా కార్యాలయంలో నియామకపు పత్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గంగాధర మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనకు అవకాశం కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు, మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పీటిసి సత్తు కనకయ్య,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు రేండ్ల శ్రీనివాస్,లింగాల లింగయ్య,పడాల రాజన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుల బాపు రెడ్డి,పడితపల్లి కిషన్,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,కర్ర బాపు రెడ్డి,రాచమల్ల,భాస్కర్, మేర్జ కొండయ్య,తోట సంధ్య,పిల్లి మహేష్,సాయిని ఐలయ్య,తాళ్ల శ్రీనివాస్,తాళ్ల సురేష్, సంపత్,దాతు అంజి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాగులు అరటి పండ్లు స్వీట్లు పంపిణీ



**జనసైన్యం సిటి**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ ఆధ్వర్యంలో శక్తి సదన్ సెంటర్ లో 5000/- ల రూపాయల విలువ గల బ్యాగులు అరటి పండ్లు స్వీట్లు మరియు ఓల్డ్ సారీస్ అండ్ డ్రెస్సెస్ పంచడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో జాప శ్రీనివాసరెడ్డి దంపతులు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ అధ్యక్షులు లయన్ రంగురాజు కోశాధికారి లయన్ మండలోజు విజయకుమార్ లయన్ కర్ర వెంకటరమణారెడ్డి ,లయన్ ముమ్మాడి శ్రీనివాస చారి మరియు శక్తిసధన్ ఇన్చార్జి దుర్శేటి వసంత మరియు నారెడ్డి ఇంద్రాకర్ రెడ్డి(ప్రతిమ హాస్పిటల్ అసిస్టెంట్ మేనేజర్ )కంది మల్లారెడ్డి పెగడపల్లి ప్రెసిడెంట్ (హసీంపేట సర్పంచ్ పాల్గొన్నారు.



## మాస శివరాత్రి వేడుకలు

**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో అతిపురతన హరహర మహదేవుని అలయం లో సోమవారం మస శివరాత్రి పర్వదిన వేడుకలు ఘణంగా జరిగాయి. ఈసందర్భంగా అలయ అర్చకులు పాలిక మణిదిపకచార్య అధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం అష్టోత్తర అర్చన పుజలు నిర్వహించి భక్తులకు తిర్ధప్రసాధ వితరణ చేశారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ...సోమ ఆరుద్ర శివ యోగం: శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం, శివుడు ఆధిపత్యం వహించే ఆరుద్ర నక్షత్రం మరియు మాస శివరాత్రి అన్నీ కలిసి రావడం వల్ల ఈ రోజంతటా మహా శివయోగం నెలకొని ఉంటుందనీఅత్యంత అరుదైన అవకాశం: ఈ మహా యోగం మళ్ళీ మళ్ళీ రాదు. చాలా సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. కాబట్టి ఈ సువర్ణ అవకాశం అన్నారు. అలయం లో పుజలు చేసుకున్న వారికి నవగ్రహ దోషాల నుండి ముక్తి లభిస్తుంది. చాలా సంవత్సరాల తర్వాత వచ్చిన మహ శివరాత్రి అని అర్చకులు సుచించారు. ఈకార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పల్లకి - పాడే





పెళ్లి పల్లకిలో పెళ్లి కూతురు..
పాడేపై స్త్రీ శవ అంతిమ యాత్ర..
రెండిటిని నలుగురే మోస్తారు
ఇద్దరి నుదుట తిలకమే..
ఇద్దరి చుట్టూ జనమే..
ఒకటి నూతన జీవన యాత్ర
మరోటి అంతిమ శవ యాత్ర
మహిళ శవానికి పచ్చని గాజులు
పెళ్లి కూతురుకు పచ్చని గాజులు
ఒక దానిపై నూతన శ్వేత వర్ణ వస్త్రం
మరోకరి ఒంటికి నూతన వస్త్రాలు
ఒకరి ప్రియుడు సంతోషిస్తాడు
మరొకరి ప్రియుడు ఏడుస్తాడు
పుట్టింటికి వీడ్కోలు పలకడం
ఇంట్లోంచి శాశ్వతంగా వెళ్ళిపోవడం
పెళ్లి కూతురుకు కట్నం రాస్తారు
స్త్రీ శవంపై పైసలు చల్లుతారు
ఒకరి ప్రయాణం మెట్టింటి వరకు
మరొకరి ప్రయాణం పైలోకం వరకు
ఒకరికి నూతన జీవితం ప్రారంభం
మరొకరి జీవితం అంత సంకేతం
పల్లకి చుట్టూ జన ఆనంద భాష్పాలు
శవ పేటిక చుట్టు కన్నీటి వరదలు
అత్తారింటికి స్వాగత తోరణాలు
స్వంత ఇంటికి శాశ్వత వీడ్కోలు
పల్లకి ఎక్కిన వారంతా కొన్నాళ్లకు..
పాడె నెక్కి ప్రయాణం చేయాల్సిందే !

మధుపాళీ

## వరుణుడు కరుణించాలని ఆలయాల్లో జలాభిషేకం



శంకరపట్నం : జన సైన్యం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని అర్కండ్ల గ్రామంలో సోమవారం సర్పంచ్ నే దురు పవన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు వర్షాలు లేక సాగు పంటలు ముందుకు సాగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గ్రామ దేవతలకు బిందెలతో నీటిని తెచ్చి అభిషేకాలు నిర్వహించారు వానదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని గ్రామ ప్రజలు కోరారు.

## వెళుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సర్దార్ రణధీర్ సింగ్ ముందస్తు అరెస్ట్



**జనసైన్యం సిటి**

తెలంగాణలో ప్రవేట్ విద్యాసంస్థల దోపిడీపై నిరసిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడియ్యడానికి వెళుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సర్దార్ రణధీర్ సింగ్ రానా నీ వారి ఇంట్లో ముందస్తు అరెస్ట్ చేసి కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించిన ఎస్సై రాజ్ కుమార్.ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సర్దార్ రణధీర్ సింగ్ రాణా మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని తీవ్రంగా ఖండించారు,తెలంగాణలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, ప్రైవేటు విద్యా దౌప్పడిని అరికట్టాలని మరియు రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అత్యంత దురదృష్టకరం అన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు. అలాంటి శాంతియుత కార్యక్రమాలను అణచివేసే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు.అరెస్ట్ చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని మరియు పోలీసు శాఖను ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తరఫున డిమాండ్ చేశారు.ప్రజల గొంతును అరెస్టులతో అణచివేయలేరు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అన్నారు..

# సుభిక్ష, సంపక్షణకు చిరునామా గోమాత

### (14 జూలై "గోమాత ప్రశంస దినోత్సవం" సందర్భంగా)

**ఆచార్య: బుర్ర మధుసూదన్ రెడ్డి**

నిస్వార్థ త్యాగం, సౌమ్యత, సహనానికి చిహ్నం గోమాత. హిందూ సమాజంలో గోమాతను దేవతారూపంగా కొలవడం, సంరక్షించే తల్లిగా కొలుస్తారు. హిందూ పురాణాల్లో ఆవును తల్లిగా వర్ణించబడి ఒక దైవిక గోమాతగా ఆరాధిస్తారు. సమృద్ధికి మారు పేరు ఆవు. ఆమె శరీరంలో వివిధ దేవతలను చూపడం జరుగుతుంది. శివుడి ముందు నంది పూజలు అందుకుంటుంది. కోర్కెలు తీర్చే ఆవును కామధేనువు లేదా సురభ అని పిలుస్తాం. కామధేనువు, ఆమె కూతురు నందిలు సంపదకు, సంతానోత్పత్తి, శ్రేయస్సును ప్రసాదిస్తుందని నమ్ముతారు. జగన్నాథుడు, వారి బంధువులు ఆవులతో సంబంధాన్ని కలిగి గోకులంగా పిలువబడుతున్నది.



**గోవు లేదా ఆవు ప్రశంస దినోత్సవం-2026:**

సకల మానవాళికి ఆవులు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రతి ఏట జూలై మాసంలోకి రెండవ మంగళవారం, అనగా 14 జూలై 2026న జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అమెరికాలో గోవు రక్షణ చేయాలంటూ, మాంసం కోసం అమాయక జీవులైన ఆవులను వాడవద్దని, దానికి బదులుగా చికెన్ తినాలంటూ చేసిన ప్రచారంలో భాగంగా "గోవు లేదా ఆవు ప్రశంస దినం (కౌ అప్రిషియేషన్ డే)" ప్రారంభమా నేడు పలు దేశాల్లో కూడా నిర్వహించబడుతున్నది. ఆవులు చేస్తున్న సేవలను అవగాహన పరచడం, వాటి సంరక్షణ అవసరాలను గుర్తించం, వాటిని కుటుంబ సభ్యులుగా భావించడంతో పాటు ఆవులను మాంసం కోసం వాడవద్దనే భావనలను వ్యాప్తి చేయడానికి ఈ వేదికలు ఉపయోగపడతాయి. ఆవుల లాంటి జీవులను మాంసం కోసం పెంచడం వల్ల పర్యావరణ విధ్వంసం, వాతావరణ మార్పులు, సుస్థిరత, అడవుల నరికివేత, జీవవైవిధ్య నష్టాలు లాంటివి కూడా ప్రభావితం అవుతాయని గమనించాలి. ఆవు ప్రశంస దినోత్సవం -2026 ఇతివృత్తంగా "గోవు మాదిరిగా దుస్తులు ధరించడం" అనే ప్రధాన అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

**సౌమ్యత, సమృద్ధి, శ్రేయస్సుకు ప్రతిరూపాలు గోమాతలు:**

మానవ జీవితాలతో తమ బతుకులను పెనవేసుకున్న సౌమ్య జీవులుగా ఆవులు మానవాళికి పాలు, పాల ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, సహజ ఎరువు, వ్యవసాయ రంగంలో నాగలి/బండి లాగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆవులు పలు దేశాలు, జాతుల ప్రజలకు మాంసం కూడా అందించే నిస్వార్థ జీవులుగా మనల్ని ఆదుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆవుల్లో వెయ్యికి పైగా జాతులు ఉన్నాయి. వేల సంవత్సరాలుగా ఆవులు మానవ జీవితాలతో సంబంధాన్ని కలిగి ఉంటున్నాయి. పశ్చిమ భారతంలో, ముఖ్యంగా హిందూ సమాజంలో గోవును పవిత్ర ద్రవరూపంగా భావించి పూజించే సంస్కృతి ఉన్నది. అహింస, సమృద్ధికి ప్రతిరూపాలుగా ఆవాలు త్యాగజీవులుగా భావించబడుతున్నాయి. హిందువులు గోవులను రక్షించడానికి గోశాలలు కూడా నిర్వహించడం కొనసాగుతున్నది.

సగటున 25 ఏండ్ల వరకు జీవించగల ఆవులు శాఖాహారులు కాబట్టి దానిని మాంసం కోసం వాడవద్దనే ప్రచారం కొనసాగుతున్నది. రోజుకు దాదాపు 10 గంటలు పడుకునే ఆవులు దాదాపు 5 – 7 కిమీ దూరం వరకు వాసన పసిగట్టగలవు. ఇలాంటి పలు ప్రయోజనాలు కలిగిన కామధేనువులైన ఆవులను కాపాడుకోవడం, దైవ రూపం భావించడం కొనసాగిద్దాం. సమృద్ధి, శ్రేయస్సులను పొందుదాం.

# దివికేగిన నటనలో మేటి సుందరి సరోజా దేవి

### (14 జూలై 2025 నటి "బి. సరోజా దేవి" ప్రథమ వర్ధంతి సందర్భంగా)

**ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి**

07 జనవరి 1938న శుభ గడియల్లో రుద్రమ్మ – బైరప్ప పుణ్య దంపతులకు బెంగుళూరులో చిన్నారి సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు – హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు.

**బహుభాషా నటీమణి:**

పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది. సరోజా దేవి నటించిన హిందీ సినిమా 'ససురాల్'ను చూసిన ఉత్తరాది ప్రేక్షకులు ఆమెను "మద్రాస్ కా సుందరి" అని అభివర్ణించారు. తన జీవిత కాలంలో దాదాపు 200లకు పైగా సినిమాల్లో నటించి తన నట ప్రతిభను ప్రదర్శించి విమర్శకులను సహితం మెప్పించారు. తొలి తెలుగు సినిమా 'పెళ్లి సందడి' అయినప్పటికీ విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'పాండురంగ మహత్మ్యం' నిలిచింది. హిందీలో దిలీప్ కుమార్, సునీల్ దత్, రాజేంద్ర కుమార్, తమిళంలో ఎం జీ ఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, తెలుగులో ఎన్ టి ఆర్ లాంటి నాటి అగ్ర నటుల సరసన నటించి మెప్పించారు. ఒక్క ఎం జీ ఆర్‌తో కలిసి 30, శివాజీ గణేషన్‌తో 25 విజయవంతమైన సినిమాల్లో నటించింది మన సరోజా దేవి.

**సరోజా దేవి కుటుంబ, సినీ జీవితం:**

ప్రముఖ బహుభాషా నటుడు కోట శ్రీనివాసరావు మృతి నుంచి తెలుగు ప్రేక్షకులు తేరుకోక ముందే మరో బహుభాషా నటి కూడా తన 87వ ఏట తుది శ్వాస విడవడం సినీ అభిమానుల మనసును కలిచి వేస్తున్నది. అలనాటి విశ్వ సుందరి తన నటన, అభినయాలతో ప్రేక్షకులను కట్టి పడేసి మంత్ర ముగ్ధులను చేసిన బి సరోజా దేవి వయసు రీత్యా వచ్చిన అనారోగ్యాల కారణంగా బెంగుళూరులోకి తన నివాసంలో కన్ను మూసింది. సరోజా దేవి 19వ ఏటనే వంద సినిమాల్లో, 23వ ఏటనే 161 సినిమాల్లో నటించి ఏడు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో తన అసమాన ప్రతిభను



రుజువు చేసుకుంది. శ్రీహర్షను వివాహమాడిన సరోజా దేవికి భువనేశ్వరి, ఇందిరా పరమేశ్వరి అనే ఇద్దరు కూతుర్లు, గౌతం రామచంద్ర అను కుమారుడు ఉన్నారు.

**పద్మ భూషణ్ పురస్కార గ్రహీత:**

బి సరోజా దేవి నటించిన అనేక సాంఘీక, చారిత్రాత్మక, పౌరాణిక తెలుగు సినిమాల్లో భూకైలాస్, జగదేక వీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, శ్రీ సీతారామకల్యాణం, దారుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, పండంటి కాపురం, విజయం మనదే, శకుంతల, దాన వీర శూర కర్ణ, నిరీక్షణ, యమధర్మరాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి అనేక ప్రేక్షక ఆదరణ పొందిన సినిమాలు ఉన్నాయి. సరోజా దేవి నటనకు సమస్త భారతం అబ్బురపడింది. ఆమె నటనకు నిదర్శనంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ(1967)', 'పద్మభూషన్ (1992)', డా: రాజ్ కుమార్ జీవన సాఫల్య పురస్కారాల(2001)తో పాటు ఎన్ టి ఆర్ పురస్కారం(2009) కూడా పొందారు. సినీ సంఘాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన సరోజా దేవి పలు దాతృత్వ కార్యక్రమాలను కూడా చేపట్టడం విశేషం.

తన ఏడు దశాబ్దాల సినీ జీవితంలో గాసిప్‌లు లేని, మచ్చలేని ధైర్యమైన మాహా నట రాణిగా ప్రత్యేకతను చాటుకున్నారు. వంటలు చేయడం, సరదాగా మాట్లాడడం, కాలానికి తగ్గట్లుగా తన నటనను మలుచుకోవడం, టివీ షోల్లో పాల్గొనడం లాంటి ప్రత్యేకతలను సొంతం చేసుకున్న సరోజా దేవి 14 జూలై 2025 రోజు మరణించినా తెలుగు సినీ తెరపై చిరస్మరణీయ ముద్రను వేశారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## వర్షాలు కురవాలనిరాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ప్రజలు వినూత్న కార్యక్రమాలు



**జనసైన్యం సిటి**

వర్షాలు కురవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ప్రజలు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఆరేపల్లి గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ డప్పు చప్పుళ్ళ మధ్య నీళ్ల బిందెలతో గ్రామస్తులు ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తరలి వెళ్లారు. గ్రామదేవతల చుట్టూ నీళ్ల బిందెలతో ప్రదక్షిణాలు చేస్తూ జలాభిషేకం చేశారు. అనంతరం ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుకుంటూ వరుణ దేవున్ని కరుణించమని ప్రార్థించారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్న వర్షాలు కురవక ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. వర్షాలు లేక వరి నాట్లు వేయని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా వర్షాలు కురువక పోతే పత్తి, మొక్కజొన్న పంటలు మరింత దెబ్బ తినే అవకాశం ఉందన్నారు.




## కార్పొరేటర్లకు మొబైల్ ఫోన్ల కొనుగోలు టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులకు ప్రజాధనంతో మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసేందుకు జారీ చేసిన టెండర్ ఐడీ: 712210ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నేడు కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించినట్లు అన్నెమల్ల అనూష సురేష్, కోట శ్యాం కుమార్, రఘునాథ్ రెడ్డి, అబ్దుల్ మజీద్ ఖాన్, బండారి హరీష్, బండి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ 70 Samsung Galaxy A37 5G మొబైల్ ఫోన్ల కొనుగోలుకు సుమారు లిరూ.23.43 లక్షలలి టెండర్ పిలిచిందని, జీఎస్టీతో కలిపి మొత్తం వ్యయం దాదాపు లిరూ.28 లక్షలకులి చేరుతుందని తెలిపారు.ప్రజలు చెల్లిస్తున్న ఇంటి పన్ను, నీటి పన్ను, పారిశుద్ధ్య పన్ను వంటి ప్రజాధనాన్ని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించాల్సిన సమయంలో ఖరీదైన మొబైల్ ఫోన్ల కొనుగోలుకు ఖర్చు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఇప్పటికే కార్పొరేటర్ల వద్ద వ్యక్తిగత మొబైల్ ఫోన్లు ఉన్నాయని, ప్రజాధనంతో కొత్త ఫోన్లు కొనుగోలు చేయడం సమంజసం కాదన్నారు. గతంలో లిహైదరాబాద్ జీహెచ్‌ఎంసీలిలో కూడా ప్రజాధనంతో ఖరీదైన మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయాలన్న ప్రతిపాదనపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ప్రభుత్వం ఆ ప్రతిపాదనను నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేశారు.అదే విధంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా ఈ టెండర్‌ను వెంటనే రద్దు చేసి, ప్రజాధనాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నెమల్ల అనూష సురేష్, కోట శ్యాం కుమార్, రఘునాథ్ రెడ్డి, అబ్దుల్ మజీద్ ఖాన్, బండారి హరీష్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.




## రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో కరీంనగర్ క్రీడాకారిణి శ్రీ చైత్రకు కాంస్య పతకం

**జనసైన్యం సిటి**



హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో కరీంనగర్‌కు చెందిన శ్రీ చైత్రలి అద్భుతమైన ప్రతిభ కనబరిచి లిమూడో స్థానం (కాంస్య పతకం) సాధించి జిల్లా ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో చాటింది.ఈ సందర్భంగా విజేత శ్రీ చైత్రను లిఖ= రాజూశీతీం ూఘ్మవఎలి కోచ్ ఒ డైరెక్టర్ లిదారం గౌతమ్ రెడ్డిలి గారు హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే లికరీంనగర్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా. శరత్ కుమార్ రెడ్డి కార్యదర్శి సురేందర్ సింగ్‌లి , అసోసియేషన్ ప్రతినిధులు, లిజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు నందెలి మహిపాల్‌లి , కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (DYSO) శ్రీనివాస్ , KHR Sports Academy క్రీడాకారులు, తల్లిదండ్రులు శ్రీ చైత్రను ప్రత్యేకంగా అభినందించారు.ఈ విజయానికి క్రీడాకారిణి కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం,



కోచ్‌ల శిక్షణ ఫలితమేనని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా నుండి మరింత మంది ప్రతిభావంతులైన టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## చొప్పదండి ఎస్ఐ నందిరెడ్డి నరేష్ రెడ్డి అధికార దుర్వినియోగంపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు



**జనసైన్యం సిటి**

చొప్పదండి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నందిరెడ్డి నరేష్ రెడ్డి తన అధికార పరిధిని దాటి సివిల్ భూ వివాదాల్లో జోక్యం చేసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఆరోపణలపై భారతీయ నవజీవన్ పార్టీ (దీబీజీూ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ (శ్రీసన్) కరీంనగర్ జిల్లా కలెక్టరుకు సమగ్ర ఫిర్యాదు సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 211/బిలో ఉన్న భూమి ముద్దసాని బుచ్చయ్య, ముద్దసాని కిరణ్ కుమార్ కుటుంబానికి నాలుగు తరాలుగా వారసత్వంగా సంక్రమించిన ఆస్తి అని తెలిపారు. ఈ భూమికి సంబంధించిన వివాదం ప్రస్తుతం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, సంబంధిత ఎస్ఐ చట్టవిరుద్ధంగా జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు.రెవెన్యూ శాఖ అధికారులు అధికారికంగా నిర్వహించిన సర్వేలో ఏర్పాటు చేసిన సరిహద్దు (హద్దు) రాళ్లను తొలగించి, బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారనే ఆరోపణలను జిల్లా కలెక్టరుకు సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా వ్యవహరించడం చట్టవిరుద్ధమని ఆయన అన్నారు.అలాగే, గతంలో ముద్దసాని బొందయ్యకు సంబంధించిన వ్యవహారంలో కూడా సంబంధిత ఎస్ఐ చర్యలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ, ఆయన వ్యవహారశైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని బండి శ్రీనివాస్ విమర్శించారు. ప్రస్తుతం కూడా ముద్దసాని బుచ్చయ్య, ముద్దసాని కిరణ్ కుమార్‌ల కుటుంబానికి నాలుగు తరాలుగా సంక్రమించిన భూమికి సంబంధించిన వ్యవహారంలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.


అధికార దుర్వినియోగం, సివిల్ వ్యవహారాల్లో అక్రమ జోక్యం, బాధితులను బెదిరించడం, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారణ అయితే సంబంధిత అధికారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా, ప్రజల్లో వ్యక్తమవుతున్న అక్రమ ఆస్తులపై ఉన్న అనుమానాలపై కూడా సంబంధిత దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొన్న బండి శ్రీనివాస్, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## రీ-సర్వేను అడ్డుకుని, కులం పేరుతో దూషణలు




మరిపెడ బంగ్లా: పరకాజలాల్ తండాకు చెందిన గిరిజన మహిళ నేతావత్ యాకమ్మ, ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారుల నివేదికలను నమ్మి రూ.25 లక్షలు పోగొట్టుకుని న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, 2024 జూలైలో మరిపెడ బంగ్లా హనీ హోటల్ వెనుక ఉన్న సర్వే నం.288/జు/3లోని 20 గుంటల భూమిని ఇల్లు నిర్మించుకునేందుకు ఒక్కో గుంటకు రూ.2.85 లక్షల చొప్పున భూ యజమానులైన షేక్ అయూబ్, హఫీజాల వద్ద కొనుగోలు చేయాలని నిర్ణయించి దశలవారీగా సుమారు రూ.25 లక్షలు చెల్లించారు. అనంతరం ఆ భూమి చెరువు FTL/బఫర్ జోన్ పరిధిలో ఉందనే అనుమానం రావడంతో సంబంధిత అధికారులను సంప్రదించగా, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖలు ఆ భూమికి ఎలాంటి అభ్యంతరం లేదని, నిర్మాణానికి ఇబ్బంది లేదని నివేదికలు ఇచ్చాయని, ఆ నివేదికలను నమ్మి డబ్బులు చెల్లించానని ఆమె తెలిపారు. అయితే 2026 జూన్ 1న రిజిస్ట్రేషన్‌కు ముందు మరోసారి ఇరిగేషన్ అధికారులను కలవగా మొదట భూమికి ఎలాంటి సమస్య లేదని చెప్పి, మరుసటి రోజే అదే భూమి పూర్తిగా FTL/బఫర్ జోన్ పరిధిలో ఉందని చెప్పడంతో తాను తీవ్రంగా మోసపోయానని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించగా రీ-సర్వేకు ఆదేశాలు జారీ చేశారని, 2026 జూలై 10న అధికారులు సర్వేకు రాగా భూ యజమానులు దానిని అడ్డుకోవడమే కాకుండా, తనను కులం పేరుతో దూషిస్తూ బెదిరించారని ఆమె ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం, పరస్పర విరుద్ధమైన నివేదికలు, భూ యజమానుల వ్యవహారశైలి కారణంగా తాను తీవ్ర ఆర్థిక, మానసిక క్షోభకు గురయ్యానని, కష్టపడి కూడబెట్టుకున్న రూ.25 లక్షలు వడ్డీతో తిరిగి ఇప్పించి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితురాలు నేతావత్ యాకమ్మ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులను వేడుకున్నారు.

## నాణ్యత పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.



కరీంనగర్ నగరంలోని 40వ డివిజన్ హనుమాన్ నగర్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీ పనులు, కల్వర్టు పనులు జరిగాయని ఇందులో పూర్తిగా నాణ్యత కొరబడిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎలాంటి నాణ్యత పాటించకున్నా మున్సిపల్ ఇంజనీరింగ్అధికారులు నిమ్మకు నీరత్తినట్లుగా చూస్తుండడం విచిత్రంగా ఉందన్నారు. కల్వర్టు పోసి 24 గంటలు కాకముందే దానిపై పగుళ్లు వచ్చాయని ఈ పనుల పూర్తిగా నాణ్యత లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరిగిన ప్రాంతంలో వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్య వహించారన్నారు. నాణ్యత ప్రమాణాలు పరిశీలించాల్సినమున్సిపల్ ఇంజనీరింగ్అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పనులు పై శ్రద్ధ లేకపోవడం చూస్తుంటే మున్సిపల్ ఇంజనీరింగ్అధికారులు ఏ విధమైన పరిపాలన చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. కల్వర్టు నిర్మించి 24 గంటలు అవుతున్న కనీసం దానిపై నీరు పోయడం లేదని ఇంత నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ ఐజు, రాజు పని జరుగుతున్న వేళ నాణ్యత ప్రమాణాలు పరిశీలించాల్సి ఉంటుందని కానీ వారు ఏమీ పట్టనట్లు వ్యవహరించి కాంట్రాక్టర్ కి వత్తాసుగా ఉండడం చూస్తుంటే అవినీతికి ఆద్యం పోసినట్టు అర్థమవుతుందని పేర్కొన్నారు.వెంటనే మున్సిపల్ అధికారులు హనుమాన్ నగర్ లో జరిగిన పనుల నాణ్యత పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు.




## రామమందిర వివాదం: భక్తి, అధికారం, పారదర్శకతకు పరీక్ష



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

అయోధ్య రామమందిరం భారతదేశంలో కేవలం



ఒక ఆలయం మాత్రమే కాదు; కోట్లాది హిందువుల విశ్వాసానికి, దశాబ్దాల రాజకీయ ఉద్యమానికి, జాతీయ చర్చకు ప్రతీక. అలాంటి ఆలయానికి సంబంధించిన విరాళాల నిర్వహణపై ఆర్థిక అక్రమాల ఆరోపణలు రావడం సహజంగానే దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ వివాదం ఇప్పుడు కేవలం నిధుల దుర్వినియోగ ఆరోపణలకే పరిమితం కాకుండా, ట్రస్ట్ పరిపాలన, హిందుత్వ సంస్థల మధ్య అంతర్గత ఆధిపత్య పోరు, రాజకీయ బాధ్యత, దర్యాప్తు విశ్వసనీయత వంటి అనేక ప్రశ్నలను ఒకేసారి ముందుకు తెచ్చింది.

అయోధ్య రామమందిర నిర్మాణం కోసం కోట్లాది మంది భక్తులు నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన కానుకలను సమర్పించారు. అధికారిక ప్రకటనల ప్రకారం ఆలయ నిర్మాణం కోసం దేశ విదేశాల నుంచి వేల కోట్ల రూపాయల విరాళాలు సమకూరాయి. ఇంత భారీ స్థాయిలో ప్రజాధనం సమకూరినప్పుడు దాని నిర్వహణలో అత్యున్నత స్థాయి పారదర్శకత, స్వతంత్ర ఆడిట్, ప్రజా జవాబుదారీతనం ఉండాల్సిందే. కానీ ఇటీవల వెలుగులోకి వచ్చిన ఆరోపణలు, వాటిపై నమోదైన కేసులు, జరిగిన అరెస్టులు భక్తుల్లో అనేక అనుమానాలకు తావిచ్చాయి.

ఈ వ్యవహారంలో ఇప్పటికే ఉత్తరప్రదేశ్ పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) విచారణ చేపట్టాయి. కొంతమంది ఉద్యోగులు అరెస్టయ్యారు. అయితే విమర్శకుల ప్రధాన అభ్యంతరం ఏమిటంటే, ఇప్పటివరకు చర్యలు ప్రధానంగా దిగువస్థాయి సిబ్బందిపైనే కేంద్రీకృతమయ్యాయని, ట్రస్ట్ పరిపాలనా బాధ్యత వహించిన ఉన్నతస్థాయి అధికారుల పాత్రపై స్పష్టమైన చర్యలు కనిపించలేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశం ప్రజల్లో దర్యాప్తుపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

ఈ వివాదానికి మరో కోణం హిందుత్వ సంస్థల అంతర్గత సంబంధాలే. రామమందిర ఉద్యమాన్ని దశాబ్దాల పాటు ముందుకు నడిపించిన ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, బీజేపీ మధ్య సమన్వయం ఎప్పుడూ బలంగా కనిపించేది. కానీ ఈ వివాదం నేపథ్యంలో ట్రస్ట్ నిర్వహణ, బాధ్యతల పంపకం, భవిష్యత్ పరిపాలన వంటి అంశాలపై విభేదాలు బయటపడుతున్నాయనే ప్రచారం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విభేదాలు నిజంగా ఎంత తీవ్రంగా ఉన్నాయన్నది కాలమే నిర్ణయించాల్సి ఉన్నప్పటికీ, ఒకే భావజాలానికి చెందిన సంస్థల మధ్య భిన్నాభిప్రాయాలు వెలుగులోకి రావడం మాత్రం గమనించదగిన పరిణామం.

ఈ నేపథ్యంలో ట్రస్ట్ పరిపాలనలో పూర్తి స్థాయి ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈఓ) నియామకం, ట్రస్ట్ నిర్మాణంలో మార్పులు, పరిపాలనా సంస్కరణలపై చర్చలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే ఆలయ పరిపాలన పూర్తిగా ప్రభుత్వ ప్రభావంలోకి వెళ్లాలా? లేక స్వతంత్ర ధార్మిక ట్రస్ట్ ఆధీనంలోనే కొనసాగాలా? అనే ప్రశ్న కూడా సమాంతరంగా చర్చకు వచ్చింది. భారతదేశంలో అనేక దేవాలయాల నిర్వహణపై గతంలో కూడా ఇలాంటి వివాదాలు చోటుచేసుకున్నాయి. అందువల్ల ఇది కేవలం అయోధ్యకే పరిమితమైన ప్రశ్న కాదు.

ఈ వ్యవహారంలో రాజకీయ బాధ్యత అంశం కూడా ముందుకు వస్తోంది. రామమందిర ట్రస్ట్ ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ట్రస్ట్ పూర్తిగా స్వతంత్ర సంస్థ అయితే ప్రభుత్వ బాధ్యత ఎంతవరకు ఉంటుంది? మరోవైపు, ప్రభుత్వ ప్రమేయం ఉంటే జవాబుదారీతనం ఎలా నిర్ధారించాలి? అనే ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో విశ్వాసంతో సమర్పించిన ప్రజాధనంపై ఎలాంటి అనుమానం వచ్చినా, దానిపై స్పష్టమైన వివరణ ఇవ్వడం సంబంధిత సంస్థల నైతిక బాధ్యత.

ఈ వివాదం ఇప్పటికే న్యాయస్థానాల దృష్టికీ వెళ్లింది. వివిధ పిటిషన్లలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) లేదా ఇతర స్వతంత్ర సంస్థల ద్వారా దర్యాప్తు జరిపించాలని కోరుతున్నారు. దర్యాప్తు ఏ సంస్థ చేపట్టాలన్నది న్యాయస్థానాల పరిధిలో ఉన్న విషయం అయినప్పటికీ, ప్రజల్లో విశ్వాసం కలిగించే విధంగా విచారణ జరగడం అత్యంత అవసరం. ఎందుకంటే భక్తుల విశ్వాసం కోల్పోతే, అది కేవలం ఒక ట్రస్ట్‌కే కాదు, మొత్తం ధార్మిక వ్యవస్థపైనే ప్రభావం చూపుతుంది.


ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఈ వివాదాన్ని రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణల వేదికగా మార్చడం. అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ ఒకదానిపై మరొకటి విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ప్రజలకు అవసరమైనది రాజకీయ వాగ్వాదం కాదు; నిజంగా ఏం జరిగింది? బాధ్యులు ఎవరు? ప్రజాధనం ఎంత మేర దుర్వినియోగమైంది? తిరిగి ఎలా రక్షించబడుతుంది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు.

ప్రపంచవ్యాప్తంగా పెద్ద ధార్మిక సంస్థల్లో కూడా ఆర్థిక అక్రమాల ఆరోపణలు గతంలో వచ్చాయి. అలాంటి సందర్భాల్లో స్వతంత్ర ఆడిట్లు, పరిపాలనా సంస్కరణలు, పారదర్శక ఆర్థిక వ్యవస్థలను అమలు చేయడం ద్వారా విశ్వాసాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు జరిగాయి. అదే పాఠాన్ని భారతదేశంలోని అన్ని ధార్మిక ట్రస్టులు కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఆలయం ఎంత పవిత్రమైనదైనా, దాని ఆర్థిక నిర్వహణ మాత్రం ఆధునిక ప్రజా ఆర్థిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆలయాలు, మఠాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలకు వేల కోట్ల రూపాయల విరాళాలు సమర్పించబడుతున్నాయి. ఈ నిధుల నిర్వహణపై సమగ్ర ఆడిట్, డిజిటల్ లావాదేవీలు, వార్షిక ఆర్థిక నివేదికలు, స్వతంత్ర పర్యవేక్షణ వంటి వ్యవస్థలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పరిపాలనా నిపుణులు చాలాకాలంగా సూచిస్తున్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడాలంటే ఇదే సరైన మార్గం.

రామమందిర వివాదం చివరకు ఒక ప్రాథమిక సత్యాన్ని గుర్తుచేస్తోంది. మత విశ్వాసం ఎంత గొప్పదైనా, ప్రజా ధనం విషయంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఉండదు. ఆలయాలు భక్తి కేంద్రాలుగా మాత్రమే కాకుండా ప్రజా విశ్వాస సంస్థలుగా కూడా నిలుస్తాయి. అందువల్ల వాటి నిర్వహణపై వచ్చే ప్రతి అనుమానాన్ని నిష్పాక్షికంగా, వేగంగా, చట్టబద్ధంగా విచారించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బాధ్యత. బాధ్యులు ఎవరైనా సరే, వారి హోదా లేదా రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా చట్టం ముందు జవాబుదారులుగా నిలబెట్టినప్పుడే భక్తుల విశ్వాసం పునరుద్ధరించబడుతుంది. లేదంటే ఈ వివాదం కేవలం ఒక ఆలయానికి పరిమితం కాకుండా, దేశంలో మత సంస్థల పరిపాలనపై ప్రజల నమ్మకాన్నే ప్రశ్నించే స్థాయికి చేరుకునే ప్రమాదం ఉంటుంది.

## పెన్షన్ కోసం పోతే అకౌంట్ లో రూ.1500 కోట్లు



**జనసైన్యం సిటి**

బిహార్ రాష్ట్రంలో నమ్మశక్యం కాని ఘటన వెలుగుచూసింది. ముజఫర్‌పూర్ జిల్లాలోని తటియా సిహో గ్రామానికి చెందిన కామేశ్వర్ మిశ్రా (82) అనే వృద్ధుడు తన నెలవారీ వృద్ధాప్య పింఛను డబ్బులు ?1,100 విత్‌డ్రా చేసుకునేందుకు ఆదివారం స్థానిక కామన్ సర్వీస్ సెంటర్ (CSC)కు వెళ్లాడు. డబ్బులు విత్‌డ్రా చేసిన అనంతరం ఖాతాలో మిగిలిన బ్యాలెన్స్ ఎంత ఉందో చూపించే 'రశీదు' (స్లిప్) చూసి అతడితో పాటు అక్కడ ఉన్న సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ వృద్ధుడి బ్యాంకు ఖాతాలో ఏకంగా ?759.69 కోట్లు (?7,59,69,51,951) ఉన్నట్లు స్క్రీన్‌పై దర్శనమిచ్చింది.

కొడుకు ఖాతాలోనూ మరో ?759 కోట్లు!

ఈ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే.. దివ్యాంగుడైన అతని కుమారుడు (దివ్యాంగ పింఛను లబ్ధిదారుడు) ఖాతాను కూడా అదే కేంద్రంలో తనిఖీ చేశారు. అక్కడ మరింత పెద్ద వింత ఎదురైంది. తండ్రి ఖాతాలో ఉన్నట్లే కొడుకు అకౌంట్‌లో కూడా దాదాపు అంతే మొత్తంలో ?759 కోట్లకు పైగా బ్యాలెన్స్ చూపెట్టింది. ఇలా తండ్రీకొడుకుల ఇద్దరి ఖాతాల్లో కలిపి ఏకంగా ?1,500 కోట్ల పైచిలుకు ధనం ఉన్నట్లు రశీదులు రావడంతో ఈ వార్త కాస్తా క్షణాల్లో ఊరంతా దావానలంలా వ్యాపించింది. పేద కుటుంబానికి చెందిన తాము రాత్రికి రాత్రే వందల కోట్లకు అధిపతులమయ్యామనే వార్తతో స్థానికులు పెద్ద ఎత్తున వారి ఇంటికి తరలివచ్చారు.

ట్విస్ట్ ఇచ్చిన బ్యాంక్ అధికారులు.. అసలేం జరిగిందంటే?

ఈ భారీ అమౌంట్ విషయమై సదరు వృద్ధుడు స్పందిస్తూ.. "మా ఖాతాల్లోకి ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో మాకు అస్సలు అర్థం కాలేదు. అందుకే వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం అందించాం" అని తెలిపాడు. దీనిపై రంగంలోకి దిగిన స్టేట్ బ్యాంక్ అధికారులు ఆ రెండు ఖాతాలను పరిశీలించి అసలు నిజం వెల్లడించారు. ఇది సాంకేతిక లోపం కారణంగా జరిగిన పొరపాటని, వారి ఖాతాల్లోకి నిజంగా ఎలాంటి సొమ్ము జమకాలేదని స్పష్టం చేశారు. కేవలం సర్వర్ సమస్య వల్ల స్క్రీన్‌పై, రశీదుపై మాత్రమే అంత పెద్ద అంకెలు కనిపించాయని, కొద్దిసేపటికే ఆ రెండు ఖాతాల్లోని బ్యాలెన్స్ యథాస్థితికి చేరుకుందని అధికారులు క్లారిటీ ఇవ్వడంతో కథ సుఖాంతమైంది.

## నరహంతకుడి కోసం పోలీసుల వేట!



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించిన షాబాద్ నరహంతకుడు పార్వతి రాజ్‌కుమార్, కోసం పోలీసుల వేట ముమ్మరంగా కొనసా గుతోంది. ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేసి 48 గంట లు దాటిన నరహంత కుడి ఆచూకీ తెలియ కపోవడం రాష్ట్రవ్యా ప్తంగా ఉత్కంఠ రేపు తుంది..పోలీసులు రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో చివరిసారి నిందితుడి కదలికల్ని గుర్తించారు. ఆ తర్వాత ఆచూకీ చిక్కడం లేదు. ఈ క్రమంలోనే నిందితుడు ఆత్మహత్యకు సిద్ధమై విరమించుకున్నట్లు బయటపడింది. ఆత్మ హత్య చేసుకోవడానికి రంగారెడ్డి జిల్లా తిమ్మా పూర్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకు ఎదురుగా వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. పట్టాల మీద కొద్దిసేపు నిలబడి రైలు దగ్గరికి రాగానే పక్కకు తప్పుకున్నాడు. ఈ చిత్రాలు సమీపంలోని ఒక సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాడో అంతు చిక్కడం లేదు.షాబాద్‌లో వరుస హత్యలు చేసి మారణ కాండ సృష్టించిన నిందితుడు రాజ్‌కుమార్ క్షణికావేశంలో కాకుండా పక్కా పథ కం ప్రకారమే వరుసగా ఆరుగుర్ని కడతేర్చిన ట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించా రు. ఏ సమయంలో హత్య చేయాలి? పక్కింట్లో ఉండే వారు లేని సమయం ఇలా అన్ని విషయాలు పక్కాగా తెలుసుకుని నరమేధం సృష్టించి నట్లు బయటపడింది.

ఇందులో భాగంగానే నిందితుడు తన సొంత కారుకు బదులు షాద్‌నగర్‌కు వెళ్లి సెల్ఫ్ డ్రైవ్ కారు అద్దెకు తెచ్చుకున్నా డు. హత్య తర్వాత పరారయ్యేందుకు అవసరమైతే మార్గమధ్యంలో వదిలేసేందుకు వీలుగా కారు తీసుకున్నాడు.ఈ ఘటనలపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడు పార్వతి రాజ్‌కుమార్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఘటన తర్వాత శనివారం ఉదయం 10 బృందా లతో గాలిస్తున్న పోలీసులు ఆదివారం అదనంగా మరో నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. హత్యల తర్వాత 11వ తేదీ ఉదయం 6 గంటలకు రాజ్‌కుమార్ అద్దె కారులో నందిగామ, కొత్తూరు, షాబాద్ మండలాల్లోని నిర్మానుష్య ప్రాంతాల్లో తిరిగాడు. కొత్తూరు మండలం తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో కి రాగానే కారులో పెట్రోల్ అయిపోయిం ది. నిందితుడు కారు అక్కడే వదిలేశాడు. సమీపంలోనే జాతీయ రహదారి ఉండటంతో అక్కడికెళ్లి పరార య్యాడు. రైలులో పరారై ఉండొచ్చనే ఉద్దేశంతో జీఆర్‌పీ పోలీసుల సహకారం తో తిమ్మాపూర్, ఫలక్‌నుమా సహా కొన్నిస్టేషన్లలో ఫుటేజీ లు పరిశీలించారు. ఫలక్‌నుమా స్టేషన్‌లో సీసీ కెమెరాలు పని చేయడం లేదని తెలుస్తుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



**జనసైన్యం సిటి**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు, శ్రీ కె.టి. రామారావు గారిపై చేసిన అనుచిత, రెచ్చగొట్టే, అవమానకర వ్యాఖ్యలపై నేడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది.

రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రమాదం ఉందని, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున చట్టపరంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.భారతీయ న్యాయ సంహిత (BNS), 2023లోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రానికి అనుగుణంగా ముఖ్యమంత్రి అయినా మినహాయింపు లేకుండా నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి, రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని, రాజకీయాల్లో హుందాతనం, బాధ్యతాయుతమైన భాష ఉండాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.రాష్ట్రంలో చట్ట పరిపాలనను కాపాడేందుకు పోలీసు శాఖ నిష్పాక్షికంగా వ్యవహరించి ఫిర్యాదుపై వెంటనే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు.

## కోతి రాంపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మేయర్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 10వ డివిజన్‌లోని కోతి రాంపూర్ గిద్దె పెరుమండ్ల గుడి సమీపంలో మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు, మెరుగైన డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య సేవలు అందించే దిశగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండదని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే విధంగా ప్రతి పనిని అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తి చేయాలని సూచించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డివిజన్ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా చేపడుతున్నామని, ప్రజల సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మేయర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , స్థానిక 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య , ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు, మహిళలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో భాగంగా 26వ డివిజన్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**జనసైన్యం సిటి**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన SIR - Special Intensive Revision కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ గారు 26వ డివిజన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న BLO లతో మాట్లాడ SIR కార్యక్రమం వివరాలు, ఇంటింటి సర్వే పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు తదితర అంశాలపై కమిషనర్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు పాల్గొని కమిషనర్‌తో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా SIR ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు.దీూా లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వృద్ధాప్యం.. అమృత కాలం!



కత్తి జయలక్ష్మి

జీవితం ఒక అద్భుతమైన ప్రయాణం. శైశవం అమాయకత్వాన్ని, యవ్వనం ఉత్సాహాన్ని, గృహస్థ జీవితం బాధ్యతలను నేర్పితే... వృద్ధాప్యం అనుభవాల సారాన్ని అందిస్తుంది. వృద్ధాప్యం అనేది జీవితానికి ముగింపు కాదు; ప్రకృతి మనిషికి ప్రసాదించిన ప్రశాంతమైన అధ్యాయం. అయితే ఆధునిక సమాజంలో మారుతున్న కుటుంబ వ్యవస్థలు, ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నం, ఆర్థిక ఒత్తిళ్లు, ఉద్యోగాల కోసం పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లిపోవడం వంటి పరిణామాల కారణంగా చాలామంది వృద్ధులు ఒంటరితనం, అభద్రత, ఆర్థిక ఆధారపడటం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.

వృద్ధాప్యం బాధల కాలంగా మారాలా? లేక ఆత్మగౌరవంతో, ఆనందంతో జీవించే అమృత కాలంగా నిలవాలా? అనేది మనం ముందుగానే తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. సరైన ఆర్థిక ప్రణాళిక, చట్టపరమైన అవగాహన, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంబంధాల్లో సమతుల్యత, మానసిక ప్రశాంతత... ఈ ఐదు సూత్రాలే గౌరవప్రదమైన వృద్ధాప్యానికి బలమైన పునాదులు.

### ఆర్థిక స్వావలంబన... ఆత్మగౌరవానికి అండ

వృద్ధాప్యంలో అత్యంత విలువైన సంపద డబ్బు కాదు... ఆర్థిక స్వేచ్ఛ. చేతిలో కొంత ఆర్థిక భద్రత ఉంటేనే నిర్ణయ స్వేచ్ఛ, ఆత్మగౌరవం, మానసిక ధైర్యం నిలుస్తాయి.

రిటైర్మెంట్ బెనిఫిట్లు, జీవితకాలపు పొదుపు మొత్తాన్ని పిల్లల వ్యాపారాలకో, విదేశీ చదువులకో పూర్తిగా వెచ్చించడం కంటే, భవిష్యత్తులో వచ్చే వైద్య ఖర్చులు, అత్యవసర అవసరాల కోసం కొంత నిధిని తప్పనిసరిగా కేటాయించాలి. పిల్లలపై ప్రేమతో బతికుండగానే ఆస్తులన్నింటినీ వారి పేరిట రిజిస్టర్ చేయడం అనేక సందర్భాల్లో ఇబ్బందులకు దారితీస్తుంది. ఆస్తి హక్కులు తమ వద్ద ఉన్నంత కాలం వృద్ధులకు నిర్ణయాధికారం, ఆర్థిక భద్రత, స్వతంత్ర జీవనం కొనసాగుతాయి. కాబట్టి ప్రేమతో పాటు వివేకం కూడా అవసరం.

అలాగే అవసరం లేని అప్పులు, ఆడంబరాలు, అధిక నిర్వహణ ఖర్చులు ఉండే ఆస్తులు, వాహనాలు కొనుగోలు చేయకుండా ఆర్థిక నియంత్రణ పాటించడం మంచిది.

### చట్టపరమైన ముందస్తు జాగ్రత్తలు... కుటుంబ శాంతికి బాట

మన దేశంలో చాలామంది 'వీలునామా' రాయడాన్ని అపశకునంగా భావిస్తారు. కానీ వాస్తవానికి అది కుటుంబానికి ఇచ్చే గొప్ప భరోసా. వీలునామా ద్వారా వ్యక్తి బతికున్నంత కాలం ఆస్తిపై పూర్తి హక్కు కొనసాగుతుంది. మరణానంతరం ఆస్తి ఎవరికి ఎలా చెందాలో స్పష్టత ఉంటుంది. దీంతో పిల్లల మధ్య వివాదాలు, కోర్టు కేసులు, లీగల్ హెయిర్, సక్సెషన్ సర్టిఫికెట్ల కోసం సంవత్సరాల తరబడి పడే ఇబ్బందులు తప్పుతాయి.

బ్యాంకు ఖాతాలు, బీమా పాలసీలు, పెట్టుబడులు, పోస్టాఫీస్ పొదుపు పథకాలలో నామినేషన్లు కూడా తప్పనిసరిగా నమోదు చేయాలి.

అదే సమయంలో "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల సంరక్షణ, సంక్షేమ చట్టం--2007" వృద్ధులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తోంది. ఆస్తి బదిలీ చేసిన తర్వాత పిల్లలు సంరక్షణ బాధ్యతను విస్మరిస్తే, కొన్ని పరిస్థితుల్లో ఆ బదిలీని రద్దు చేయించుకునే అవకాశం కూడా ఈ చట్టం కల్పిస్తుంది.

### డిజిటల్ యుగంలో అప్రమత్తత అవసరం

నేటి కాలంలో ఆర్థిక మోసాలు ఎక్కువగా డిజిటల్ మార్గంలోనే జరుగుతున్నాయి. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు, ఆధార్ సమాచారం, మొబైల్ లింకులు ఎవరికీ చెప్పకూడదు. తెలియని ఫోన్ కాల్స్, లింకులు, పెట్టుబడి పేరుతో వచ్చే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కనీస డిజిటల్ బ్యాంకింగ్ పరిజ్ఞానం, యూపీఐ వినియోగంపై అవగాహన పెంచుకోవడం కూడా నేటి వృద్ధులకు అవసరమైన జీవిత నైపుణ్యమే.

### సంబంధ బాంధవ్యాల్లో సమతుల్యతే సంతోషం

వృద్ధాప్యంలో పిల్లల జీవితాలను పూర్తిగా నియంత్రించాలనే ప్రయత్నం కుటుంబాల్లో విభేదాలకు దారితీస్తుంది. కొత్త తరం జీవన విధానం భిన్నంగా ఉంటుంది. ప్రతి విషయంలో "మా కాలంలో ఇలా ఉండేది" అనే పోలికలు తగ్గించి, అవసరమైనప్పుడు మాత్రమే సలహా ఇవ్వడం మంచిది.

అలాగే పొరుగువారితో, బంధువులతో చిన్న చిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం ఉత్తమం. కోర్టు గెలవడం కంటే మనశ్శాంతి గెలవడం గొప్పది.

### ఆరోగ్యమే నిజమైన సంపద

వృద్ధాప్యంలో ఆరోగ్యమే నిజమైన ఆస్తి. ప్రతిరోజూ నడక, యోగా, తేలికపాటి వ్యాయామం, సమతుల్య ఆహారం, తగినంత నీరు, సమయానికి నిద్ర, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు తప్పనిసరి.

అలాగే మంచి ఆరోగ్య బీమా పాలసీ ఉండటం వల్ల పెద్ద వైద్య ఖర్చులు వచ్చినప్పుడు ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయి.

### మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి

శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనది. ఒంటరితనం, నిరాశ, ఆందోళన, ఉపయోగం లేని వ్యక్తిననే భావన వృద్ధాప్యంలో చాలామందిని వేధిస్తాయి. ఇవి కూడా చికిత్స అవసరమైన సమస్యలేనని గుర్తించాలి. కుటుంబ సభ్యులతో మాట్లాడటం, స్నేహితులను కలవడం, అవసరమైతే వైద్యులను లేదా కౌన్సెలర్లను సంప్రదించడం సంకోచంగా భావించకూడదు.

### జీవిత భాగస్వామే గొప్ప తోడు

పిల్లలు తమ ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండటం సహజం. వృద్ధాప్యంలో ఎక్కువ సమయం మనతో గడిపేది జీవిత భాగస్వామే. ఒకరినొకరు గౌరవించుకోవడం, చిన్న చిన్న విషయాల్లో ఆనందం వెతుక్కోవడం, కలిసి ప్రయాణాలు చేయడం, ఆరోగ్యంపై పరస్పరం శ్రద్ధ చూపడం వృద్ధాప్యాన్ని మరింత సంతోషంగా మారుస్తుంది.

### ఆనందాన్ని వాయిదా వేయొద్దు

"రిటైర్ అయిన తర్వాత చూద్దాం", "పిల్లలకు సమయం దొరికినప్పుడు వెళ్దాం" అంటూ జీవితంలోని చిన్న చిన్న ఆనందాలను వాయిదా వేయడం మంచిది కాదు. తీర్థయాత్రలు, విహారయాత్రలు, ప్రకృతి సందర్శన, ఇష్టమైన పుస్తకాల పఠనం, సంగీతం, తోటపని, స్నేహితులతో సమావేశాలు, సామాజిక సేవ... ఇవన్నీ జీవితానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయి.

### సమాజానికి తిరిగి ఇవ్వండి

వృద్ధాప్యం అనుభవాల నిధి. పిల్లలకు, మనవలు-మనవరాళ్లకు విలువలు నేర్పడం, విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, సేవా సంస్థల్లో స్వచ్ఛందంగా పనిచేయడం, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వవచ్చు. జీవిత అనుభవాలు పంచుకున్నప్పుడే వాటికి అసలైన విలువ ఉంటుంది.

### ఒంటరితనంతో పోరాడకండి... స్నేహం చేయండి

పిల్లలు ఉద్యోగాల కారణంగా దూరంగా ఉండటం సహజం. దానిని నిరాదరణగా భావించకుండా జీవితం కొత్త కోణంలో ఆస్వాదించడం నేర్చుకోవాలి. ఒంటరిగా ఉండడం ఒక శాపం కాదు. పుస్తకాలు, ప్రకృతి, ప్రార్థన, ధ్యానం, మంచి స్నేహితులు, సేవా కార్యక్రమాలు మనకు గొప్ప సహచరులుగా మారతాయి.


### వృద్ధాప్యం భారం కాదు.. ఆస్వాదించే కాలం

"మనం ఒంటరిగానే వచ్చాం... ఒంటరిగానే వెళ్తాం." మధ్యలో సాగే ఈ ప్రయాణంలో వృద్ధాప్యం అనేది భారంగా మోసే కాలం కాదు.. జీవితాన్ని ఆస్వాదించే కాలం. జుట్టు నెరవడం సహజం... మనసు నెరవకూడదు. శరీరం బలహీనపడవచ్చు... ఆత్మవిశ్వాసం మాత్రం ఎప్పటికీ బలహీనపడకూడదు. పిల్లలకు ఆస్తిని మాత్రమే కాదు, విలువలను కూడా వారసత్వంగా అందించగలిగితేనే జీవితం సార్థకం అవుతుంది. సరైన ఆర్థిక ప్రణాళిక, చట్టపరమైన అవగాహన, ఆరోగ్య సంరక్షణ, మానసిక ప్రశాంతత, సమాజంతో అనుబంధం, కుటుంబంతో ప్రేమాభిమానాలు... ఇవన్నీ కలిసివస్తే వృద్ధాప్యం శాపం కాదు. అది ప్రకృతి మనిషికి ప్రసాదించిన అత్యంత విలువైన వరం... ఆత్మగౌరవంతో, ఆనందంతో, హుందాతనంతో జీవించాల్సిన నిజమైన "అమృత కాలం."





మహేష్ బాబుకు జన్మదిన శుభాకంక్షలు



రాజేశంకు జన్మదిన శుభాకాంక్షలు

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**జనసైన్యం సిటిం**

నంగునూర్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను అత్యంత కచ్చితత్వంతో పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సాదుల పవన్ కుమార్, నంగునూరు మండల కేంద్రంలో పర్యటించి, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ఎలా జరుగుతోందో క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), సిబ్బందితో మాట్లాడి ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్, జీపీఓ దేవరాజు,ఎఫ్ ఏ నరసింగరావు, బిఎల్ఓలురాజమల్లవ్వ,విమల,లక్ష్మి, లక్ష్మి, రేణుకా, జహీర్, స్వప్న,సుజాత,లావణ్య, బిల్ కలెక్టర్ అశోక్ కుమార్, లవన్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ రాజకీయాల్లోకి జూనియర్..?




**జనసైన్యం సిటి**

టాలీవుడ్ అగ్రకథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ (N T R) రాజకీయ అరంగేట్రంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. జులై 18న తారక్ అధికారికంగా రాజకీయాల్లోకి రానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టత వచ్చింది. ఈ ఊహాగానాలపై ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధికారికంగా స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.

**అది సామాజిక సేవా కార్యక్రమం మాత్రమే!**

జులై 18వ తేదీన అభిమాన సంఘాల ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఊరు-వాడ' కార్యక్రమానికి.. తారక్ పొలిటికల్ ఎంట్రీకి ఎలాంటి సంబంధం లేదని సదరు లేఖలో ఫ్యాన్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ఒక సామాజిక సేవా కార్యక్రమం మాత్రమేనని వెల్లడించింది. సమాజ శ్రేయస్సు కోసమే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీనికి రాజకీయ రంగు పులమవద్దని అభిమానులు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ ప్రకటనతో గత కొద్దిరోజులుగా ఇటు సినీ, అటు రాజకీయ వర్గాల్లో రేకెత్తిన ఉత్కంఠకు తెరపడినట్లయింది.

"జులై 18న జరగనున్న ఊరు-వాడ కార్యక్రమానికి ఎప్పుడో ప్రణాళికలు రూపొందించాం. దీన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దు. అసత్య ప్రచారాలను నమ్మొద్దు. ఇలాంటి వాటిని ప్రచారం చేయొద్దని మీడియా సంస్థలు, సోషల్ మీడియా పేజీలకు విజ్ఞప్తి చేస్తున్నాం. దీని వల్ల అభిమానులు అనవసరంగా అయోమయానికి గురవుతున్నారు"

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం

**జనసైన్యం సిటి**

ద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునేటువంటి విషయాలపట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని తద్వారా వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని ఘన విజయాలను సొంతం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించినటువంటి ఒలంపియాడ్ పరీక్షలో బంగారు పతకం సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.




విద్యార్థులకు వివిధ విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని మరియు వాటి యొక్క విశిష్టతను తెలియపరచినట్లయితే వారు చాలా శ్రద్ధతో ఏకాగ్రతతో విషయాలను సాధన చేస్తారని మరియు గుర్తుపెట్టుకుంటారని వారు చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల చక్కటి అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించడమే కాకుండా స్ఫూర్తిదాయకమైన విజయాలను సాధించాలని సూచించారు వార్షిక ప్రణాళికలో భాగంగా ఎన్.సహ్రాష్, 9వ తరగతి, జాతీయ లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం తో పాటు 1000/- నగదు బహుమతిని గెలుచుకున్నాడని మరియు జి. సహాంష్,8వ తరగతి ప్రశంసా పత్రం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**జనసైన్యం సిటి**



కరీంనగర్ జిల్లాలో నివాస స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అర్హులైన పేద, నిరుపేద కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ .. జిల్లాలో ఎంతో మంది నిరుపేదలు సురక్షితమైన నివాసం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, నిరుపేదలకు, మహిళా ఆధారిత కుటుంబాలకు, వితంతువులకు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చొప్పదండి మండల కేంద్రంలో పలువురికి ఇండస్థల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన అని చెప్పి అలాట్ చేసేయమని చెప్పి ఫామ్స్ ఇచ్చారు. ఇప్పటివరకు వాళ్లకు చూపించలేదు వాళ్లకు తక్షణమే చూయించాలని అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని చెప్పేసి కోరారు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య పరిష్కారం చేయకపోతే రాబోయే కాలాల్లో పెద్ద ఎత్తున పేద ప్రజలందరినీ సేకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు దేవా అన్నపూర్ణ కరీ కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యురాలు చొప్పదండి మండల కేంద్రం కార్యదర్శి గుంటుపల్లి వసంత నగర్ టౌన్ కార్యదర్శి చేని రోజా రాణి వెంకట్ అవ్వ లక్ష్మి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# సైకో కిల్లర్ రాజ్ కుమార్ మృతదేహం





**జనసైన్యం సిటి**

తెలంగాణ లో షాబాద్ హత్య కేసులో సైకో కిల్లర్ మృతదేహం ఫొటో బయటకు వచ్చింది. అతడి ముఖంపై రక్తపు మరకలు కనిపించడం కీలకంగా మారింది. పక్కనే పురుగు మందు డబ్బా లభ్యమైంది. పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా ఎలా చనిపోయాడనే దానిపై క్లారిటీ రానుంది. కాగా కాసేపటి క్రితం మేనమామ గ్రామం అయిన పెంజర్ల (రంగారెడ్డి జిల్లా)లోని ఓ వెంచర్ సమీపంలో అతడి డెడ్ బాడీని స్థానికులు గుర్తించారు.

## జూలై 15న హైదరాబాదులో జరిగే నిరుద్యోగుల ధర్నాను జయప్రదం చేయండి




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న హైదరాబాద్ లో జరిగే నిరుద్యోగుల మహా ధర్నాకు కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో నిరుద్యోగులకు మహా ధర్నా కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచకపోగా, తమ వయో పరిమితి మించిపోతోందని నోటిఫికేషన్లు విడుదల చేయాలని పోరాటం చేస్తున్న నిరుద్యోగుల ఉద్యమాలను అణచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తుంటే మాట దాటవేస్తున్నారని విమర్శించారు.ఖాళీల భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అసత్య ప్రకటనలు,మోసపూరిత హామీలతో నిరుద్యోగులను ఇంకా ఎంత కాలం మోసం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఇల్లు పొలాలు స్థలాలు తాకట్టుపెట్టి సంవత్సరాల తరబడి విలువైన శ్రమను, కాలాన్ని డబ్బును వెచ్చించే నిరుద్యోగులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లు రాక సంవత్సరాల తరబడి నిరుద్యోగులు గ్రంథాలయాల చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలను పోటీ పరీక్షల కోసం ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని, డీఎస్సీ,గ్రూప్1,2,3,4లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగులు అందరికీ నెలకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేకుండా వివాదాస్పదమైన జీవోలను తొలగించి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులన్నింటినీ తక్షణమే భర్త చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల మహా ధర్నా కు జిల్లాలోని అన్ని మండలాల నుండి యువత హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, డి నరేష్ పటేల్, నాయకులు గజ్జల శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య, తిప్పారపు రోహిత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి

ఎన్నికల సంఘం చేపట్టిన SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి ఖచ్చితమైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాది! అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి దూరం కాకుండా ప్రతి ఓటుహక్కు పరిరక్షించబడేలా పార్టీలకు అతీతంగా అందరూ దీూా లకు సహకారాన్ని అందించి కృషి చేయాలని బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి ఖమ్మం వేంకటేశం పిలుపునిచ్చారు కోహెడ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ 96-97-98-99-100 -బూత్ లలో పనిచేస్తున్న దీూా లు మెరుగు క్రిష్ణవేని, బొమ్మగాని తిరుమల, రాగుల రాజేశ్వరి, తలారి అనిల్, కాటం పద్మ గార్ల పరిధిలోని SIR ప్రక్రియ ఏ విధంగా జరుగుతుంది ఇప్పటివరకు ఎన్ని ఆన్ లైన్ అయిన విషయాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు! అనంతరం ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ పరిశీలించిన సమయానికి 96.లో 664 ఓటర్లకు 350 ఆన్ లైన్ జరిగింది,97.లో 664 ఓటర్లకు 385 ఆన్ లైన్ జరిగింది 98.లో 965 ఓటర్లకు 535 ఆన్ లైన్ జరిగింది 99.లో 1135 ఓటర్లకు 764 ఆన్ లైన్ జరిగింది 100.లో 806 ఓటర్లకు 450 ఆన్ లైన్ జరిగింది ఓరల్ గా 60%శాతం ఆన్ లైన్ జరిగింది ఇంకా 40%శాతం ఆన్ లైన్ జరగవలసి ఉన్న నేపథ్యంలో ప్రజలు వెంటనే మీ ఓటర్ ను ంఖతీ లో ఆన్ లైన్ చేసుకొనేందుకు ఫామ్ ను నింపి తిరిగి దీూా లకు త్వరగా అప్పగించి పూర్తి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు అలాగే కోహెడ మండల వ్యాప్తంగా 50.పోలింగ్ బూత్ లలో ఓటర్లుగా ఉన్నవారు తమ వివరాలను మరోసారి పరిశీలించుకొని కుటుంబంలోని 18.సంవత్సరాలు నిండి ఓటుహక్కు కు అర్హులైన ప్రతి ఓటర్ వివరాలను ధృవీకరించుకొని పారదర్శకంగా ఎన్నికల వ్యవస్థకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ వార్డు సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్ తో పాటుగా మాజీ ఉపసర్పంచ్ పెర్యాల లక్ష్మణ్ రావు, బిసి సంఘం నాయకుడు గోవిందు సురేష్, అంగన్వాడీ టీచర్ గోరిట్యాల విజయ, ప్రజలు తదితరులున్నారు.




# ఆషాఢ బోనాల జాతరకు ప్రభుత్వం సర్వం సిద్ధం



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల జాతరను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో బోనాల ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జూలై 16న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలతో ప్రారంభం.

జూలై 20,21,22 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవ ఉత్సవాల్లో భాగంగా ..20 న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఎదుర్కోలు ఉత్సవం ,21 నా అమ్మవారికళ్యాణం, 22 నా రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.ఆగస్టు 2న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బోనాలు ,ఆగస్టు 3న రంగం కార్యక్రమం.ఆగస్టు 9న హైదరాబాద్ నగరంలోని లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల తో పాటు, నగరంలోని ప్రధాన దేవాలయాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు..బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్సవాల కోసం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ, ట్రాన్స్‌కో, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు, పౌర సరఫరాల శాఖ, టీజీఎస్ఆర్టీసీ, రైల్వే, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ, పురావస్తు శాఖతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. దేవాలయాల వద్ద క్యూ లైన్లు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, భద్రత, ప్రత్యేక బస్సుల నిర్వహణ, పూల అలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు వంటి అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.పాత జిహెచ్ఎంసి పరిధిలోని 3427 దేవాలయాలకు ప్రభుత్వం బోనాల ఉత్సవాల నిమిత్తం 15 కోట్ల 5 లక్షల 41 వేల 150 రూపాయలు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.బోనాల సందర్భంగా గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ - పోచమ్మ, హరిబౌలిలోని అక్కన్న- మాదన్న దేవాలయం, కార్వాన్ దర్బార్ మైసమ్మ, లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి, చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం, మీరాలం మండి శ్రీ మహంకాళి ఆలయాలతో పాటు నగరంలోని దాదాపు 30 ప్రధాన ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు, ఇతర ముఖ్య నేతలు అధికారులు, సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల అనంతరం ఫలహారం బండ్ల ఊరేగింపు జరగనుంది..బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, భక్తులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు పోలీసు, ప్రభుత్వ శాఖల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలకు ఆర్టీసీ మహిళలకు ఉచిత బస్సులను నడిపిస్తున్నందున రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు..

# విలేజ్ డైరెక్టరీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి




జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

పాపులేషన్ సెన్సస్--2027లో భాగంగా నిర్వహించనున్న విలేజ్ డైరెక్టరీ సర్వేను అత్యంత కచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ చిత్రా మిశ్రా గ్రామ పాలన అధికారులు (జీపీఓలు), పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

కరీంనగర్ కలెక్టరేట్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్‌డీ) ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో గ్రామ పాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు జూలై 13 నుంచి జూలై 16 వరకు జరగనున్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకొని, సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణలో చర్చించిన అంశాలను మరింత లోతుగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు, మున్సిపాలిటీలలో విలేజ్ డైరెక్టరీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఆస్పత్రులు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక విద్యాసంస్థలు, పశు వైద్య సేవలు తదితర మౌలిక వసతులతో కూడిన తొమ్మిది సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట నమూనాలో సేకరించి పాపులేషన్ సెన్సస్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత 16 మండలాల ఛార్జ్ ఆఫీసర్లు/తహసీల్దార్లు, మూడు మున్సిపాలిటీల కమిషనర్లు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్కు పంపిస్తారు. అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు ధృవీకరించి, పాపులేషన్ సెన్సస్ డిపార్ట్‌మెంట్, ఢిల్లీకి ఫార్వర్డ్ చేస్తారు. తుది పరిశీలన అనంతరం ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) విడుదల చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 16 మండలాల నుంచి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక్కో గ్రామ పాలన అధికారి లేదా పంచాయతీ కార్యదర్శితో పాటు మూడు మున్సిపాలిటీలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాందత్తా రెడ్డి, జిల్లా గణాంక అధికారి, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్ వెల్ది కిషన్ రావు, రాష్ట్ర సెన్సస్ విభాగానికి చెందిన తిరుపతి, శివప్రసాద్ రెడ్డి, జిల్లా సెన్సస్ విభాగం డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



జనసైన్యం సిటి

ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రతి ఒక్కరు అనుభవించాలని తద్వారా కార్యకలాపాలను చాలా హుషారుగా చేపట్టగలుగుతారని మరియు ఉత్తమమైన జీవితాన్ని గడపగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి వహిస్తున్నయని మరియు ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చక్కటి ప్రణాళికను అమలుపరుస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా వాటిని చక్కగా అమలయ్యే విధంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ నూలు పురుగు నివారణ మాత్రమే తీసుకోవాలని తద్వారా నులు పురుగులు చనిపోతాయని మరియు సంవత్సరానికి రెండుసార్లు ఈ మాత్రలు వేసుకోవడం వలన నూలు పురుగులు శరీరంలో తొలగిపోవడమే కాకుండా శరీరం హుషారుగా ఉంటుందని వారు చెప్పారు . పాఠశాలలలో , అంగన్వాడి కేంద్రాలలో ఈ మాత్రలు వేయడం జరుగుతుందని ప్రధానంగా ఈ మాత్రలు తీసుకోకపోవడం వలన పెరుగుదల ఆగిపోతుందని, బరువు తగ్గడం జరుగుతుందని పాఠశాలలో ఏకాగ్రత ఉండకపోతుందని, పళ్ళ నొప్పులు కూడా తయారవుతాయని వారు చెప్పారు. భారతదేశ ప్రభుత్వం వారు ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఈ మాటలు వేయవచ్చని అభిప్రాయపడ్డారని వాళ్ళు చెప్పారు. , కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉ విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం



జనసైన్యం సిటి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, ఆచరణలో యువత ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా 16వ మహాసభలను స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బ్రాహ్మణపల్లి యుగంధర్ అధ్యక్షతన జరిగింది. మహాసభల ప్రతీకగా ఏఐవైఎఫ్ యువజన సంఘ జెండాను మాజీ ఉమ్మడిరాష్ట్ర ఉపాధ్యక్షులు పైడిపల్లి రాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగ అవకాశాలను కుదిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ, నియామకాలలో జాప్యం, విద్యా--వైద్య రంగాల వాణిజ్యీకరణ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం, ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో ఆశించిన పురోగతి సాధించలేదన్నారు . యువతకు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక చేపట్టాలన్నారు. కరీంనగర్ జిల్లా విద్యా, రాజకీయ చైతన్యానికి కేంద్రంగా ఉన్నప్పటికీ, యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కొరత, గ్రంథాలయాల అభివృద్ధి లోపం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల కొరత, క్రీడా సదుపాయాల లోపం, నిరుద్యోగ యువతకు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు . జిల్లా పరిశ్రమల్లో స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం, జిల్లా కేంద్రంలో ఆధునిక యువజన అభివృద్ధి కేంద్రం, స్టడీ సర్కిల్, కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. కరీంనగర్ లోక్‌సభ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో ఎన్నడూ ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 8, 9, 10 – 2026 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న "ఆల్‌ఇండియా" తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యువజన సమస్యల పరిష్కారానికి, విద్య--ఉపాధి హక్కుల సాధనకు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు, ప్రజాస్వామ్య--లౌకిక భారత నిర్మాణానికి కొత్త కార్యాచరణను రూపొందించనున్నాయన్నారు. అదే విధంగా మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్. మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువజన సంక్షేమానికి ప్రత్యేకమైన సమగ్ర విధానం అమలు చేయలేకపోయిందన్నారు . జిల్లాలో యువత కోసం ప్రత్యేక యువజన కేంద్రాలు, ప్రభుత్వ కోచింగ్ అకాడమీలు, ఉద్యోగ మార్గదర్శక కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు, పెద్ద ఎత్తున శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పన వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపించలేదన్నారు . దీంతో వేలాది మంది యువత ఉద్యోగాలు, విద్య కోసం ఇతర నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు . ఈ లోటును ప్రస్తుత ప్రభుత్వం అత్యవసరంగా పూరించాల్సిన బాధ్యత ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనగిరి మహేందర్, ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్, కె. సంతోష్ చారి, రమ్య, శ్రీనివాస్, మురళి, స్వాతి, తిరుపతి, చెంచల రవి, అవినాష్, శివ కుమార్, జెట్టి. లావణ్య లతో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా



జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పనులన్నీ బంద్ చేసి, వేలాది మంది కార్మికులు తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పనులు నిలిపివేసి ఆందోళన చేపట్టడం జరుగుచున్నది.కార్మికులకు అండగా ర్యాలీ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కోలగాని శ్రీనివాస్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. అన్ని కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి, పనులన్నీ బంద్ చేసి సమ్మె చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు. పనులు లేకపోవడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కార్మికులు ఈ నెల 14వ తేదీ వరకు పనులు బంద్ చేసి సమ్మె చేస్తున్నారు. ఈరోజు తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది కార్మికులు ర్యాలీగా వచ్చి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు చేస్తున్న ప్రతి డిమాండ్ న్యాయమైనదే. ఈఎస్ఐ ఆసుపత్రికి సంబంధించి బండి సంజయ్ కుమార్ గారు ఇచ్చిన హామీ మేరకు తప్పకుండా ఆ కార్యక్రమాన్ని తీసుకుంటాం. కార్మిక భవన నిర్మాణానికి స్థలం మరియు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కిరాయి ఇళ్లలో, గుడిసెల్లో ఉంటూ పనిచేస్తున్న కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. రైతుబంధు తరహాలో, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి కార్మికుడికి 'కార్మిక బంధు' కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కార్మికులకు సరైన వైద్య వసతులు కల్పించాలి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారితో స్థానిక కార్మికుల ఉపాధి దెబ్బతింటోంది కాబట్టి, స్థానికులకు ఉపాధి రక్షణ కల్పించాలి. వాలిచాలని కూలీతో పనిచేస్తూ, 50 ఏళ్లు దాటి ఆరోగ్యపరంగా సహకరించని స్థితిలో ఉన్న ప్రతి కార్మికుడికి 5 వేల రూపాయల ఆసరా పెన్షన్ ఇవ్వాలి. కార్మిక శాఖ ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉంది, కాబట్టి కలెక్టరేట్ లోనే కార్మిక భవనం ఏర్పాటు చేసి, సరైన సిబ్బందిని నియమించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. ప్రస్తుతం 60 ఏళ్ల వరకు ఇస్తున్న లేబర్ కార్డు గడువును 70 ఏళ్ల వరకు పెంచాలి. కరీంనగర్ లోని కార్మికులందరికీ మా మేయర్ శ్రీనివాస్ గారు మరియు మా పార్టీ పూర్తి స్థాయిలో సంఘీభావం తెలుపుతున్నాం. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క వర్గానికీ సంబంధించిన సమస్యలూ పరిష్కరించకుండా అన్నీ పెండింగ్ లో పెడుతూ అధోగతి పాలుచేస్తున్న పరిస్థితి కనబడుతోంది. అభివృద్ధికి చిరునామాగా ఉన్న కరీంనగర్ నగరంలో నేడు ఇసుక దొరక్క నిర్మాణ రంగాలు ఆగిపోయి, కార్మికులకు ఉపాధి కరువైన పరిస్థితి ఉంది. ఈ డిమాండ్లన్నింటినీ జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. కార్మికుల వెంట మేము, మా పార్టీ మరియు మా పాలకవర్గం అంతా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ కార్మిక ఐక్య సంఘం జేఏసీ సభ్యులు చాద ఆనంద్, కన్నం మల్లేశం, ఎండి షరీఫ్, దావు ముత్యం, చెంచయ్య, రాజు, నారాయణ, భామండ్ల శివకుమార్, సోమిరెడ్డి అంజయ్య, దాచే అశోక్, పోచమల్లు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి



జనసైన్యం సిటి

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ స్వామి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 59, కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి రాష్ట్ర గవర్నర్, సీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున.. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభ్యత్వ నమోదులో ఇప్పటికే రాష్ట్రంలోనే జిల్లా ముందు వరుసలో ఉందని.. ఉద్యోగులు స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరించాలని కోరారు. లక్ష్యం చేరుకున్న పలు శాఖల ఉన్నతాధికారులను అభినందించారు. లక్ష్యం చేరుకోవాల్సిన మిగతా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నత అధికారులు నెలలో చేపట్టే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోనేందుకు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, వార్డుల వారీగా నెలకొన్న పారిశుద్ధ్యం, కల్వర్టులు, రోడ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా.. జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొస్తే.. అవసరమైన నిధులు మంజూరు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయా మండలాల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్వే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి



**జనసైన్యం సిటి**

తెలంగాణ ప్రభుత్వ జీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సర్వే అధికారులు, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ శిక్షణలో భూ సర్వే ప్రక్రియ, నిబంధనలు, సాంకేతిక విధానాలు మరియు ఫీల్డ్ స్థాయిలో అనుసరించాల్సిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎన్. కిషన్ , అబ్జర్వర్ శ్రీ ప్రవీణ్ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే హర్మిందర్ సింగ్, రామేశ్వర, గణపతి, ధర్మారెడ్డి, శ్రీనివాస్, బింగి, కోట రామస్వామి తదితర అధికారులు మరియు సర్వే సిబ్బంది పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు.

## కేసుల దర్యాప్తులో అలసత్వాన్ని సహించేది లేదు




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం, ఐపీఎస్ నేతృత్వంలో 2026 తొలి అర్ధవార్షిక నేరాల సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025, 2026 సంవత్సరాల తొలి అర్ధవార్షిక కాలానికి సంబంధించిన నేరాల గణాంకాలను సీపీ క్షుణ్ణంగా పోల్చి విశ్లేషించారు. నేరాల పెరుగుదల లేదా తగ్గుదలకు గల కారణాలపై చర్చిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు:

కేసుల త్వరితగతిన పరిష్కారం: పెండింగ్‌లో ఉన్న అన్ని సాధారణ యూఐ (UI) కేసులు, గ్రేవ్ యూఐ కేసులతో పాటు, 2024 వరకు పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక కేసులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్దేశిత 60/90 రోజుల్లోగా చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రత: ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, పోక్సో (POCSO) చట్టం, మరియు మహిళలపై జరుగుతున్న నేరాల దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఆస్తి నష్టం & రికవరీ: ఆస్తి సంబంధిత నేరాల ఛేదనలో వేగం పెంచాలని, చోరీకి గురైన సొత్తును బాధితులకు త్వరగా రికవరీ చేసి అందించాలని సూచించారు.

సైబర్ నేరాల కట్టడి: సైబర్ నేరాల నమోదు, దర్యాప్తులో వేగం పెంచాలని, ఎన్‌సిఆర్‌పీ (NCRP) ఫిర్యాదులను తక్షణమే ఎఫ్ఐఆర్‌లుగా మార్చాలన్నారు. మొబైల్ చోరీల అదుపునకు సీఈఐఆర్ (CEIR) పోర్టల్ వినియోగాన్ని మరింత ముమ్మరం చేయాలన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం వినియోగం: దర్యాప్తులో NATGRID, సమన్వయ, గాండీవ, సుదర్శన్ వంటి అత్యాధునిక సాంకేతిక వేదికలను ఉపయోగించుకోవాలని, CCTNS-2.0, ఈ-సాక్ష్య, ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదును సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

నగరంలో సీసీ కెమెరాల ఏర్పాటు, జియో ట్యాగింగ్ పురోగతిని సమీక్షించారు.

డ్రగ్స్ నిర్మూలన: ఎన్డీపీఎస్ (NDPS) కేసులపై ఉక్కుపాదం మోపాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటూ యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

రోడ్డు భద్రత & ట్రాఫిక్: రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి సరిదిద్దాలని, హిట్ అండ్ రన్ కేసులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ 'అరైవ్ అలైవ్' (Arrive Alive) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.

శాంతిభద్రతల పర్యవేక్షణ: అక్రమ పీడీఎస్ బియ్యం రవాణా, ఇసుక మాఫియా, గ్యాంబ్లింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి గస్తీని పెంచాలని, ప్రజావాణి, డయల్-100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఇతర రాష్ట్రాల గృహ కార్మికులు, నేపాలీ పౌరుల డేటాను సేకరించాలని, సోషల్ మీడియా ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాలు:

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. ప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే మన ప్రథమ కర్తవ్యమన్నారు. ప్రతి కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడేలా (Conviction రేటు పెరిగేలా) ఈ-సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలును వేగవంతం చేయాలన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, యాదగిరిస్వామి, శ్రీనివాస్ జి, వేణుగోపాల్ , యాదగిరిస్వామి లతో పాటు కమీషనరేట్ లోని అన్ని పోలీసుస్టేషన్లు, విభాగాల ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన భావితరాలకు బాట




పిల్లల్లో నులిపురుగుల నివారణ ద్వారా ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కరీంనగర్ నగరంలోని జెడ్పీహెచ్ఎస్ సుభాష్‌నగర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదలలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వారు తీసుకునే పోషకాహారం శరీరానికి సక్రమంగా అందుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన బాలబాలిక ఈ మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యుక్తవయస్కులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ, రక్తహీనత నివారణ, పోషకాహార శోషణ మెరుగుదల లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, డీఎంహెచ్ఓ డా. బి. శ్రీరామ్, అదనపు డీఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, పీవో (ఎంహెచ్ఎన్), డీఐఓ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి




కరీంనగర్ నగరంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుతీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (BLO)ల తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరంలో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతోందని, ఇప్పటివరకు కనీసం 30 శాతం కూడా పూర్తి కాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు మరియు బీఎల్ఓలకు పలు కీలక సూచనలు, మరియు హెచ్చరికలు జారీ చేశారు ఓటర్లందరికీ ఫారాలు అందాయో లేదో బీఎల్ఓలు వెంటనే సరిచూసుకోవాలి. ఫారాలు అందని వారికి రెండు రోజుల్లోగా పంపిణీ చేయాలి. పంపిణీ చేసిన ఫారాలను తిరిగి రెండు రోజుల్లోగా సేకరించి, వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఏ ఒక్క ఓటరుకు అన్యాయం జరగకుండా, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత బీఎల్ఓలదే. ఇది పౌరుల హక్కులకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యత గల అంశం కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. విధి నిర్వహణలో బీఎల్ఓలు ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించకూడదు. ప్రతి ఒక్కరూ 24 గంటల పాటు ఇదే డ్యూటీలో ఉండి, బాధ్యతాయుతంగా పని చేసి తీరాలి. అవసరమైతే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏ-2 (బూత్ లెవల్ ఏజెంట్లు)ల సహకారం తీసుకోవాలి. వారి సమన్వయంతో ఎలాంటి తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలి. అధికారులు మరియు బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి, కరీంనగర్ నగరంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వెంటనే, మరియు తప్పులు లేకుండా పూర్తి చేయాలని యాదగిరి సునీల్ రావు గారు ఈ సందర్భంగా హితబోధ చేశారు.

## గొర్రె కసాయిని నమ్మినట్లు బీజేపీ నాయకులను బిల్డర్స్ అసోసియేషన్ నమ్మడం అవివేకం

**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలో ఈ నెల 9 నుండి 14 వరకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నిర్మాణ రేట్లు పెంచాలని బిల్డర్స్ అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చింది. కార్మికుల హక్కుల కోసం మమ్మల్ని సంప్రదించకపోయినా, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని CITU పరోక్ష మద్దతు తెలిపింది. అయితే ఈరోజు జరిగిన ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో బీజేపీ మేయర్, డిప్యూటీ మేయర్ పాల్గొని కార్మికులకు అనుకూలంగా మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే. నగరంలో నిర్మాణ అనుమతులు, ఇసుక, కంకర తదితర అంశాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ నాయకులు ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎడ్ల రమేష్ విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల కేంద్ర సంక్షేమ చట్టం-1996, వెల్ఫేర్ సెస్ చట్టం-1998లను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్స్‌లో విలీనం చేసిన చరిత్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. జూజ హెల్త్ టెస్టుల పేరుతో వందల కోట్ల రూపాయల ప్రజాధనం ప్రైవేట్ ఏజెన్సీలకు మళ్లించారని, పెద్ద కార్పొరేట్ ప్రాజెక్టులపై సెస్ వసూళ్లను బలహీనపరిచారని ఆరోపించారు. యూనియన్ల హక్కులను కుదించేలా, సమ్మెలపై ఆంక్షలు విధించేలా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా CITUతో పాటు 12 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు, సమ్మెలు నిర్వహించినప్పుడు స్పందించని బిల్డర్స్ అసోసియేషన్, ఇప్పుడు కార్మికుల పేరుతో బీజేపీ నాయకుల మెప్పు కోసం బంద్ నిర్వహించడం రాజకీయ నాటకమని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు బీజేపీ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని గుర్తించి ఖండించాలని, కార్మికుల సంక్షేమ పథకాల పరిరక్షణ, లేబర్ కోడ్స్ రద్దు వంటి డిమాండ్లతో ఈ నెల 20న జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు.

